వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 112 విశాఖపట్నం, 9 ఫిబ్రవరి 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## దేశీయ ఔషధాలు మెడికల్ పరికరాలపై ఎంపీ సత్యవతి చర్చ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రష్యాతో సహా ప్రపంచానికి భారతదేశం యొక్క డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ , వైద్య పరికరాల ఎగుమతి క్రింద ఇవ్వబడిందన్నారు. మందులు , వైద్య పరికరాల ఎగుమతి కోసం రష్యా, ఇతర దేశాలలో సంభావ్య మార్కెట్‌ను ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలను వాణిజ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ వివరించారు. పార్లమెంటు సమావేశాల్లో భాగముగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి దేశీయ ఔషధాలు, మెడికల్ పరికరాలను ముఖ్యంగా రష్యా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుందా అనిఅడిగిన ప్రశ్న కు ఆమె బదిలీస్తూ వివరించారు.వాటి మార్కెట్ స్థాయి పెంచేందుకు తదుపరి చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందా అని ఎంపీ సత్యవతి అడిగిన ప్రశ్నకు అనుప్రియ పటేల్ మాట్లాడుతూ

.కొత్త మార్కెట్‌లను అభివృద్ధి చేయడానికి, కొత్త ఉత్పత్తులను మరియు కొత్త ఎగుమతిదారులను ప్రోత్సహించడానికి అలాగే ప్రస్తుతం ఉన్న భారతీయ ఎగుమతి మార్కెట్‌లను ఏకీకృతం చేయడానికి వాణిజ్య శాఖ యొక్క మార్కెట్

(మిగతా 2లో)

## ఏపీలో సచివాలయాలు, వాలంటీర్ల తొలగింపు

యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న టీడీపీ యువనేత నారా లోకేష్.. ఇవాళ చిత్తూరు నియోజకవర్గం కృష్ణాపురం గ్రామంలో యువతతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై క్లారిటీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ రద్దవుతాయంటూ వైసీపీ చేస్తున్న ప్రచారంపైనా స్పందించారు.

రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో కేజీ టు పీజీ సిలబస్ మారుస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగావకాశాలు లభించేలా నైపుణ్యతతో కూడిన విద్యను ప్రవేశపెడతామన్నారు. మాతృభాషలో విద్యావ్యవస్థ కొనసాగుతుందని, ఇంగ్లీషు మీడియం కూడా ఉంటుందన్నారు.

ఇవన్నీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే పూర్తిచేస్తామన్నారు. చదువుపై అవగాహన లేనివాడు సీఎం కావడం వల్ల రాష్ట్ర విద్యావ్యవస్థ సంక్షోభంలో



చిక్కుకుందని లోకేష్ ఆరోపించారు.

పేదవాళ్లు పీజీ చదవకూడదనే దురుద్దేశంతో ప్రభుత్వం జీఓ 77తెచ్చిందని, దీనివల్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిలిపేశారన్నారు. ఫలితంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు డిగ్రీతోనే ఆగిపోవాల్సిన

(మిగతా 2లో)

## పార్లమెంట్ సాక్షిగా అబద్దాలను మాట్లాడుతున్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతిరోజు గడవడానికి ఆర్థిక సహాయానికే కనీస పెన్షన్లు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రతిదానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి సహాయం తీసుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం సహాయం చేయటంలేదని వ్యాఖ్యానిస్తూ తన విశ్వాస రాహిత్యాన్ని బయట పెట్టుకున్నది అని ఎంపీ జివిఎల్ వ్యాఖ్యానించారు..

ఈరోజు రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తాము ప్రతిపాదించని మెట్రో రైల్ గురించి మాట్లాడుతూ రాష్ట్రానికి బడ్జెట్లో మెట్రో రైల్ కేటాయింపులు జరగలేదని ప్రశ్నించగా దానిపై బిజెపి ఎంపీ జీవీఎల్ ఘాటుగా స్పందించారు

అసలు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశాఖపట్నం మెట్రో విషయమై కేంద్రానికి కనీసం ప్రతిపాదనలు పంపకుండా తమకు ఏమాత్రం కేటాయింపులు జరగలేదని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించడం వైసిపి ప్రభుత్వ మోసకారితనానికి నిదర్శనమని బిజెపి ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు..

ఇప్పటివరకు విశాఖపట్నం మెట్రో రెల్ కి ఏ విధమైన ప్రతిపాదనలు

(మిగతా 2లో)

## రాజధానుల వివాదం కోర్టు విచారణలో ఉంది

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటుపై తలెత్తిన వివాదం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. రాజధానిపై నిర్ణయిం తీసుకునే అధికారం ఆయా రాష్ట్రాలకే ఉంటుందని గతంలో కేంద్ర ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ హై కోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటి అని వైఎస్సార్సీపీ సభ్యులు బుధవారం రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు మంత్రి



రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ అంశం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 5, 6కు అనుగుణంగా నూతన రాజధాని ఏర్పాటుకు ఉన్న ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికను తదుపరి చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు అమరావతిని రాష్ట్ర రాజధాని నగరంగా ప్రకటిస్తూ 2015 ఏప్రిల్ 23న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తదనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఆర్‌డీఏ చట్టం, 2020ని రద్దు చేసింది. శాసన రాజధానిగా అమరావతి,

(మిగతా 2లో)

## బంగ్లామెట్ట వాసులకు తాగునీటి సదుపాయం కల్పించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బంగ్లామెట్ట కొండపైన నివాసితులకు సమృద్ధిగా తాగునీటి సదుపాయం కల్పించాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భీమిలి జోన్ ఒకటవ వార్డు పరిధిలోని సంగివలస, బంగ్లామెట్ట, భీమిలి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బంగ్లామెట్ట కొండపైన నివాసం ఉంటున్న వారికి తక్షణమే సమృద్ధిగా తాగునీటి సదుపాయం కల్పించాలని, ఈ ప్రాంతంలో ఉన్న బరియల్ గ్రౌండ్ ను ఆధునికరించి లాకరు, కాపలాదారుడు, విద్యుత్తు, మంచినీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానికుల విన్నపం మేరకు సంగివలస చెరువు అవుట్లెట్ ఇబ్బందులను గుర్తించి నీరుపోయే విధంగా సంబంధిత ఆర్డిఓతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కార్యనిర్వాహిక ఇంజనీరును ఆదేశించారు. బంగ్లామెట్ట మురుగు కాలువకు నీరు పోయే మార్గం లేనందున అడ్డుగా ఉన్న సైట్ ఓనరుతో మాట్లాడి దారి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం భీమిలి బీచ్ రోడ్డులో నొవాటెల్ హెూటల్ కు




ఎదురుగా ఉన్న బీచ్ నందు వ్యర్థాలు లేకుండా శుభ్రం చేసి డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు నెలల నుండి చెబుతున్నప్పటికీ బీచ్ రోడ్డులో ఉన్న ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోనికి తీసుకురానందున సంబంధిత సహాయక ఇంజనీర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. సాగర్ నగర్ వద్ద ఉన్న బీచ్ ను శుభ్రపచ్చి ఆ జంక్షన్ ను అభివృద్ధి పరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి

(మిగతా 2లో)

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ విషయంలో కేంద్రానికి సంబంధం లేదు



**అల్లూరి జిల్లా చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని ఎర్రవరం గ్రామంలో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్టు విషయంలో పాలక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వమే చేయిస్తున్నట్లుగా ఆరోపిస్తూ బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురసా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలో ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా క్రిష్ణారావు లతో కలిసి మండల నాయకుల సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలైన టిడిపి, సిపిఐ, సిపిఐఎం వాటితో పాటు పాలకపక్షమైన వైకాపా కూడా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వమే చేయిస్తున్నదని ప్రజలలో దుష్ప్రచారాలు చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. నిజానికి ఇదంతా రాష్ట్ర వైకాపా ప్రభుత్వమే చేయిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే గ్రామ, పీసా, జిల్లా కమిటీలు ఉంటాయని, వీటి ఆమోదం తర్వాతే రాష్ట్ర ఎస్టీ కమిషన్ వద్ద ఇది ప్రతిపాదించబడిందని, దీనిని రాష్ట్ర వైకాపా ప్రభుత్వం తీర్మానించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. ఇలాగే ఈ ప్రవర్ ప్రాజెక్టుకు గతంలో టిడిపి ప్రతిపాదనలు పంపిందని, నేడు దానిని వైకాపా ప్రభుత్వం అమలు చేసేందుకు సకల ప్రయత్నాలు చేస్తోందని, కానీ కేంద్రం దీనికి ఆమోదముద్ర వేయలేదని తెలిపారు. అయినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం గిరిజనులను రెచ్చగొట్టి గిరిజన ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ మనుగడే లేకుండా చేయాలనే లక్ష్యంతో తమ పార్టీపై ఆ నాలుగు పార్టీలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ విషయంలో కేంద్రానికి ఎటువంటి సంబంధం లేదని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా ఆ నాలుగు పార్టీలకు సవాలు చేస్తున్నామని అవసరమైతే చర్చలకు సిద్ధమని తెలిపారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వల్ల మూడు మండలాలకు చెందిన 34 ఆదివాసి గ్రామాల గిరిజనులు నిర్వాసితులవుతున్నారని, ఈ ఆదివాసి ప్రాంతంలో పుట్టిన గిరిజన బిడ్డలుగా తాము బ్యాక్సైట్, సైనాక్లియ, పవర్ ప్రాజెక్టులకు బిజెపి నాయకులుగా పూర్తిగా వ్యతిరేకంగా పనిచేస్తున్నామని స్పష్టం

(మిగతా 2లో)


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## (మొదటి పేజీ తరువాయిలు)

### దేశీయ ఔషధాలు మెడికల్ పరికరాలపై ఎంపీ సత్యవతి చర్చ

యాక్సెస్ ఇనిషియేటివ్ పథకం కింద ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ఎం ఏ ఐ పథకం క్రింద మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో విదేశాలలో ఫెయిర్లు, ప్రదర్శనలు మరియు కొనుగోలుదారు అమ్మకందారుల సమావేశాలలో నిర్వహించడంపాల్గొనడం ఉత్పత్తి వంటి చట్టబద్ధమైన సమ్మతిపై ఎగుమతిదారులు చేసిన ఖర్చుల రీయింబర్స్‌మెంట్ ఉన్నాయన్నారు.

భారతీయ ఫార్మా ఎగుమతిదారులు హైలైట్ చేసిన మార్కెట్ యాక్సెస్ సమస్యలను భారతీయ మిషన్ల ద్వారా అలాగే ఈ దేశాలతో ద్వైపాక్షిక సంస్థాగత యంత్రాంగాల ద్వారా సంబంధిత వాణిజ్య భాగస్వాములతో క్రమం తప్పకుండా తీసుకుంటామన్నారు

### ఏపీలో సచివాలయాలు, వాలంటీర్ల తొలగింపు

పరిస్థితి వచ్చిందని లోకేష్ ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాను కూడా దుర్వినియోగం చేసిందని ఆయన ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగిలే చూస్తామన్నారు. చంద్రబాబుతో మాట్లాడి చిత్తూరులో ప్రభుత్వ యూనివర్శిటీకి కృషి చేస్తామన్నారు. కొత్త కంపెనీలను కూడా రప్పించి యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి లేకుండా చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

మరోవైపు చంద్రబాబు సీఎం అయ్యాక సచివాలయాల ఉద్యోగాలు తీసేస్తారని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని లోకేష్ ఆరోపించారు. ప్రక్షాళనచేసి సచివాలయాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులెవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఏ పరిశ్రమకూ ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదన్నారు. పరిశ్రమలన్నీ విద్యుత్ ఛార్జీలు,పన్నులకు భయపడి పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని లోకేష్ ఆరోపించారు. వీటికి తోడు జగన్ కమీషన్లు కట్టలేక కంపెనీలన్నీ ఏపీని వదిలేస్తున్నాయన్నారు.

### రాజధానుల వివాదం కోర్టు విచారణలో ఉంది

కార్యనిర్వాహక రాజధానిగా విశాఖపట్నం, న్యాయ రాజధానిగా కర్నూలు నగరాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సంఘటిత అభివృద్ధి చట్టం, 2020 (ఏపీడీఐడీఏఆర్)ని తీసుకువచ్చిందని మంత్రి వివరించారు. ఈ చట్టం చేసే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని అన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం 2021లో ఈ చట్టాన్ని రద్దు చేసింది. మూడు రాజధానులపై ఆంధ్రప్రదేశ్ హై కోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ అప్పీల్ (సివిల్)ను దాఖలు చేసింది. ప్రస్తుతం ఈ అంశం విచారణలో ఉందని మంత్రి చెప్పారు.

### పార్లమెంట్ సాక్షిగా అబద్దాలను మాట్లాడుతున్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం నుండి రాలేదని కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ విషయమై రాష్ట్రానికి అనేకసార్లు ప్రతిపాదనలను పంపమని సమాచారం ఉన్నప్పటికీ నిమ్మకి నీరెత్తినట్లు కూర్చొని, ఇప్పటివరకు అనేక రకాలుగా సహాయం తీసుకున్న వైసీపీ ప్రభుత్వం తిరిగి మాకు సహాయం చేయలేదనడం వారి యొక్క అసలు నిజ స్వరూపాన్ని బయట పెట్టినట్లయిందని ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు..

కనీసం ప్రతిపాదన పంపకపోవడం రాష్ట్ర అభివృద్ధిపై వారికి ఏమాత్రం శ్రద్ధ లేదటానికి నిదర్శనం అంటూ తమ యొక్క అసమర్థతను కేంద్ర ప్రభుత్వంపై నెట్టివేసి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేయటం వారి యొక్క చేతకానితనానికి నిదర్శనమని జీవీఎల్ వ్యాఖ్యానించారు..

ఆంధ్రప్రదేశ్ కంటే ఎంతో చిన్న రాష్ట్రాలు ఆశావహ దృక్పథంతో అభివృద్ధి చెందాలని ప్రయత్నిస్తున్నప్పటికీ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉందని చెప్పడం వారి అసమర్థ పాలనను వారే ఒప్పుకున్నట్లు అయిందని జీవీఎల్ వ్యాఖ్యానించారు.. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణలో తమ యొక్క రాజకీయ కుతంత్రాలను బయటపెట్టే కార్యక్రమాన్ని వైసిపి ప్రారంభించిందని ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు.

### బంగ్లామెట్ట వాసులకు తాగునీటి సదుపాయం కల్పించండి

డాక్టర్ కెవిఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బోడేపల్లి రాము, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు, ఏసిపి శ్రీనివాసరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజినీరు, శానిటరి సూపర్వైజర్లు, శానిటరి ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### హైడ్రో పవర్ ప్రాజెక్ట్ విషయంలో కేంద్రానికి సంబంధం లేదు

చేశారు. ఈ విషయంపై గతంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చింతపల్లి పర్యటనలో ఆయన దృష్టికి తీసుకువెళ్లామని, దీనికి ఆయన స్పందిస్తూ దీనిలో కేంద్ర ప్రభుత్వం హస్తం ఏమీ లేదని, రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిపాదనలు పంపి అమలు చేస్తున్నదని, దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి పార్టీ తరఫున తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో భాగంగానే విజయనగరం నుండి రాజమండ్రి వరకు జాతీయ రహదారి వేయడంతో పాటు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 20 లక్షల ఇళ్ళు గిరిజన ప్రాంతంలో మంజూరు చేసిందని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఇంటిని కట్టిన దాఖలాలు లేవని, ఇదేవిధంగా ప్రధానమంత్రి జల్ ధన్ మిషన్ ద్వారా అనేక కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేస్తే ఇంటింటికి కుళాయిలు వేసినప్పటికీ నీళ్లు రాక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నవరత్నాల పేరుతో అనేక మందికి పెన్షన్లు, రేషన్ కార్డులు పోయాయని, గిరిజన ప్రాంతంలో గిరి రైతులకు 10 ఎకరాల పొలం ఉన్న ఆ గిరిజనుడు పేదవాడేనని, నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో ఆ పది ఎకరాలలో ఆ రైతు పూర్తిగా పంటను పండించలేడని, ఆ పది ఎకరాలను సాకుగా చూపి ఆ రైతుకు ప్రభుత్వ పథకాలన్నీ దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి దుస్పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగుతుందని విమర్శించారు. మార్చి 10 నుండి 30 వ తారీకు వరకు రాష్ట్రంలో ప్రజాపోరు పాదయాత్ర-2 నిర్వహిస్తామని, దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు ప్రజలు తెలుసుకునేల చేస్తామని దీనికిగాను తమ పార్టీ ఏర్పరచుకున్న శక్తి కేంద్రాల ప్రతినిధుల ద్వారా ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోనంగి బాలయ్య పడాల్, కదుల్ల శ్రీనివాసరావు, చింతపల్లి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, కోశాధికారి వసుపరి శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు వంటరి చిన్నారావు, మండల ఉపాధ్యక్షులు ఇండిగ శివ, పోర్టు సెల్ జిల్లా కన్వీనర్ పాటుకూరి శ్రీనుబాబు, నేమవరపు త్రిమూర్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఘనంగా రాష్ట్ర స్థాయి ప్రోవెస్ - 2కె23



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆదిత్య డిగ్రీ కళాశాల బి.సి.ఎ. (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్) విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రోవెస్-2కె23 5వ రాష్ట్రస్థాయి ఈవెంట్‌ను యన్.ఎఫ్.సి.యల్ రోడ్‌లోగల జీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి.బ్యూలా తెలియజేశారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్‌లోగల బి.సి.ఎ మరియు బి.యస్సీ కంప్యూటర్ కోర్సు నిర్వహిస్తున్న 45 కళాశాలల నుండి 950 విద్యార్థులు హజరైయ్యారని తెలిపారు. జ్యోతిప్రజ్వలన, ప్రార్ధనా గీతంతో ప్రారంభమైన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరి డా॥ యన్. సుగుణారెడ్డి ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్. నాయుడు మరియు ప్రొఫెసర్ ఎ.యస్.ఎన్. చక్రవర్తి పాల్గొన్నారు.

ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరి డా॥ యన్ సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా తీర్చిదిద్దే విధంగా బి.సి.ఎ. కోర్సులు నిర్వహిస్తున్నామని, కంప్యూటర్స్ విభాగంలో నేటి ఆధునిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులు, కొత్త కోర్సుల పట్ల విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచటమే కాకుండా వారు యొక్క సామర్థ్యాలను వెలికితీసేందుకు ఈపెస్ట్‌ను నిర్వహించామని తెలియజేశారు.

అకాడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్.నాయుడు మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో బి.సి.ఎ కోర్సును ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని అన్ని కళాశాలల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు టెక్నాలజీ పై పట్టు సాధించి విజేతలుగా ఎదగాలని ఈతరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులదేనని విద్యార్థులు ఆలోచన విధానాన్ని, సమయాన్ని సరియైన విధంగా ఉపయోగించుకున్నపుడే ఫలితం ఉంటుందని తెలియజేశారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన డా॥ ఎ.యస్.యన్. చక్రవర్తి మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో బి.సి.ఎ కోర్సును ఇంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా ఆదిత్య యాజమాన్యాన్ని అభినందించారు. విద్యారులు అర్హత, సామర్థ్యం కలిగి చైతన్యవంతులుగా అవకాశాలను ఒడిసి పట్టుకోవాలని, సరికొత్త విధానాలతో నూతన ఆవిష్కరణలుచేసి కళాశాలకు రాష్ట్ర మరియు జాతియస్థాయిలో పేరు తీసురావాలని మేనేజింగ్ నైపుణ్యాలు పెంచుకోవాలని, విద్యార్థుల ఆలోచన విధానాన్ని, సమయాన్ని, టెక్నాలజీని, తలిదండ్రులు ఇచ్చే డబ్బును సరియైన విధంగా ఉపయోగించుకున్నపుడే ఫలితం ఉంటుందని, ప్రస్తుతం కష్టపడిన విద్యార్థులకే మంచి భవిష్యత్ ఉంటుందనని తెలియజేశారు.

సదస్సు కన్వీనర్ బి.సి.ఎ. కోర్సు ప్రిన్సిపాల్ శ్రీమతి డి. బ్యూలా మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల బి.సి.ఎ. కోర్సుకు ఒక ప్రత్యేక గుర్తింపు యున్నదని, బి.సి.ఎ కోర్సు చేస్తున్న విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు, బి.సి.ఎ. విద్యార్థులు తయారుచేసిన సావనీర్‌ను (మ్యాగజైన్) కార్యక్రమానికి హజరైన అతిథుల చేతుమీదుగా ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, స్మార్ట్‌పిచ్, కోడియతమ్, టెక్‌క్విజ్ వంటి అంశాలలో వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాతో అలరించారు. అనంరతం పోటీలలో పాల్గొన్న విజేతలకు ముగింపు సభలో అకాడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్. నాయుడు చేతులు మీదుగా జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందించారు.

ఈ సదస్సును నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ యన్. శేషారెడ్డి, సెక్రటరీ శ్రీ యన్. కృష్ణదీపకరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శ్రీమతి డి. బ్యూలా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జీ. సత్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యపకులు యు.యల్.యన్. కుమార్, బి.వి.రమణ, కె.సి.ప్రదీప్, యన్.వాణి, యస్. నరసింహం, యస్.స్పందన, ఆర్.రాణాప్రతాప్, జి.నేరేళ్లరెడ్డి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ఉత్తర్ ప్రదేశ్‌ను, మహారాష్ట్రను సందర్శించనున్న ప్రధాన మంత్రి

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి మోదీ శుక్రవారం ఉత్తర్ ప్రదేశ్ ను మరియు మహారాష్ట్ర ను సందర్శించనున్నారు. ఉదయం పూట దాదాపు గా 10 గంటల వేళ లో ప్రధాన మంత్రి లఖ్ నవూ కు చేరుకొని, అక్కడ ఉత్తర్ ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ 2023 ను ప్రారంభిస్తారు. దాదాపు గా 2 గంటల 45 నిమిషాల కు ఆయన ముంబయి లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ లో వందే భారత్ రైళ్ళు రెండిటి కి ప్రారంభ సూచకం గా ఆకుపచ్చ జెండా ను చూపుతారు. అలాగే ఆయన రెండు రహదారి పథకాల ను దేశ ప్రజల కు అంకితం చేస్తారుబీ ఆ రెండు పథకాల లో ఒకటి సాంతాక్రజ్- చెంబూర్ లింక్ రోడ్డు కాగా, రెండోది కురార్ అండర్ పాస్ ప్రాజెక్టు. ఆ తరువాత, ఆయన సాయంత్రం పూట దాదాపు గా 4:30 గంటల వేళ లో ముంబయి లోని అల్ జామియా-తుస్-సైఫియా కు చెందిన ఒక కొత్త కేంపస్ ను కూడా ప్రారంభించనున్నారు.

**లఖ్ నవూ లో ప్రధాన మంత్రి**

ప్రధాన మంత్రి ఉత్తర్ ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ 2023 ను ప్రారంభిస్తారు. ఆయన గ్లోబల్ ట్రేడ్ శో ను కూడా ప్రారంభించి, మరి ఇన్వెస్ట్ యుపి 2.0 ను మొదలు పెడతారు.

ఉత్తర్ ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ 2023ను ఫిబ్రవరి 10వ తేదీ నాటి నుండి 12వ తేదీ వరకు నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేయడమైంది. ఈ కార్యక్రమం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధానమైన పెట్టుబడి శిఖర సమ్మేళనం గా ఉంది. ఇది విధాన రూపకర్తల ను, పరిశ్రమ కు చెందిన నాయకుల ను, విద్యారంగ ప్రముఖుల ను, ఆలోచనపరుల ను, అలాగే ప్రపంచం లో వివిధ ప్రాంతాల కు చెందిన నేతల ను ఒక చోటు కు తీసుకు రావడం తో పాటు, సామూహికం గా వ్యాపార అవకాశాల అన్వేషణ కు మరియు భాగస్వామ్యాల ఏర్పాటు కు దోహదపడనుంది.

ఇక ఇన్వెస్టర్ యుపి 2.0 అనేది ఉత్తర్ ప్రదేశ్ లో ఒక సమగ్రమైనటువంటి ఇన్వెస్టర్ కేంద్ర స్థానం లో ఉండేటటువంటి మరియు సేవ ప్రధానం గా పెట్టుబడి సంబంధిత ఇకోసిస్టమ్ ను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన కార్యక్రమం. ఈ కార్యక్రమం ఇన్వెస్టర్ లకు ప్రాసంగికమైన, రాచబాట ను వేయడానికి, ప్రామాణికమైనటువంటి సేవల ను అందజేయడాని కి ఉద్దేశించినటువంటిది గా ఉంది.

**ముంబయి లో ప్రధాన మంత్రి**

ప్రధాన మంత్రి ముంబయి లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ లో పచ్చజెండా ను చూపనున్న రెండు రైళ్ళు ఏవేవి అంటే, అవి ముంబయి-శోలాపుర్ వందే భారత్ రైలు మరియు ముంబయి-సాయినగర్ శిర్డి వందే భారత్ రైలు, న్యూ ఇండియా కై మెరుగైనటువంటి, సమర్థమైనటువంటి, ప్రయాణికుల కు మిత్రపూర్వకం గా ఉండేటటువంటి రవాణా సంబంధి మౌలిక సదుపాయాల ను అందించాలన్న ప్రధాన మంత్రి దార్శనికత ను సాకారం చేసే దిశ లో ఒక ముఖ్యమైన అడుగు అని చెప్పాలి.

ముంబయి-శోలాపుర్ వందే భారత్ రైలు దేశం లో ప్రారంభం అయ్యే తొమ్మిదో వందే భారత్ రైలు కానుంది. ఈ కొత్త ప్రపంచ శ్రేణి రైలు ముంబయి కి, శోలాపుర్ కు మధ్య సంధానాన్ని మెరుగు పరుస్తుంది. అంతేకాకుండా శోలాపుర్ లోని సిద్ధేశ్వర్, అక్కల్ కోట్, తుల్జపుర్, శోలాపుర్ కు సమీపం లో గల పంఢర్ కు, ఇంకా పుణే కు దగ్గర లోని ఆలండి వంటి ముఖ్యమైన తీర్థయాత్ర కేంద్రాల కు ప్రయాణించడాని కి మార్గాన్ని సైతం సుగమం చేస్తుంది.

ముంబయి-సాయినగర్ శిర్డీ వందే భారత్ రైలు దేశం లో పరుగులు తీయబోయేటటువంటి పదో వందే భారత్ రైలు కానుంది. ఇది కూడా మహారాష్ట్ర లోని ప్రముఖ తీర్థయాత్ర కేంద్రాలైన నాసిక్, త్రయంబకేశ్వర్, సాయినగర్ శిర్డీ, ఇంకా శని సింగనాపుర్ లకు సంధానాన్ని మెరుగు పరచనుంది.

ముంబయి లో రహదారుల మీద వాహనాల రాకపోకల తాలూకు రద్దీ ని కాస్త తగ్గుముఖం పట్టించడం కోసం సాంతాక్రజ్-చెంబూర్ లింక్ రోడ్డు (ఎస్ సిఎల్ఆర్) ను మరియు కురార్ అండర్ పాస్ ను ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. కుర్ లా నుండి వకోలా, ఇంకా ఎమ్ టిఎన్ఎల్ జంక్షన్ వరకు, బికెసి నుండి కుర్ లా లోని ఎల్ బిఎస్ ఫ్లయ్ ఓవర్ వరకు సాగిపోయే ఎలివేటెడ్ కారిడార్ ను కొత్తగా నిర్మించడం జరిగింది. ఇది నగరం లో తూర్పు, పశ్చిమ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ ని పెంపొందింప చేయడానికి తోడ్పడనుంది. ఈ రాస్తాలు వెస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే ను ఈస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే తో కలిపి తద్వారా తూర్పు మరియు పడమర శివారు ప్రాంతాల ను చక్కగా సంధానించ గలుగుతాయి. కురార్ అండర్ పాస్ అనేది వెస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే (డబ్ల్యుఇహెచ్) పై ట్రాఫిక్ సమస్యల ను తగ్గించడానికి ఎంతో కీలకమైన ప్రాజెక్టు. ఇది వెస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే లో మలాడ్, ఇంకా కురార్ లను జత చేస్తుంది. ఈ అండర్ పాస్ వల్ల ప్రజలు సులభం గా రోడ్డు ను దాటి పోగలుగుతారు, అంతేకాదు, డబ్ల్యుఇహెచ్ పై భారీ ట్రాఫిక్ లోకి చేరే అగత్యం లేకుండానే వాహనాలు సాఫీగా పయనించగలుగుతాయి.

ప్రధాన మంత్రి ముంబయి లోని మరోల్ లో గల అల్ జామియా-తుస్-సైపియా (ద సైఫీ అకాడమీ) కొత్త కేంపస్ ను ప్రారంభించనున్నారు. అల్ జామియా-తుస్-సైపియా అనేది దావూదీ బోహ్ రా సముదాయాని కి చెందిన ప్రధానమైనటువంటి విద్య బోధన సంస్థ గా ఉంది. పరమ పూజ్యులు సయ్యద్ నా ముఫద్దాల్ సైఫుద్దీన్ యొక్క మార్గదర్శకత్వం లో ఈ సంస్థ దావుదీ బోహ్ రా సముదాయం తాలూకు సంప్రదాయాల ను మరియు సాహితీ సంస్కృతి నీ పరిరక్షించాలనే ధ్యేయం తో పాటుపడుతున్నది.


పంచాంగం

గురువారం 09 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : బ. చవితి తె. 05.24
నక్షత్రం : ఉత్తర రా. 08.39
వర్జ్యం : తె. 05.52 ల 06.31 వ





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు
ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## కిషోర్ బాలికలలో రక్త హీనతను అదిగమించాలి

పార్వతీపురం/బలిజిపేట, (విశాఖ సమాచారమ్): అజ్జాడ గ్రామంలో నిర్వహించిన గ్రామ ఆరోగ్య పారిశుధ్యం మరియు పోషకాహార కమిటీ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పాల్గొని ఆరోగ్యం పరంగా నిర్దేశించిన , అధిగమించాల్సిన లక్ష్యాలను వివరించారు.ముఖ్యంగా గర్భిణీ లను త్వరగా గుర్తించి రిజిస్ట్రేషన్ చేయడం , రక్తహీనత మరియు ఇతర హై రిస్క్ లక్షణాల సూచికల కు గురికాకుండా అవసరమైన , పరీక్షలు ,మందులు మరియు పర్యవేక్షణ , బాలింతలు , నవజాత శిశువుల ఆరోగ్య పర్యవేక్షణ ,టీకా నిర్వహణ పక్కాగా ఉండటం , పౌష్టికాహార లోప పిల్లలను గుర్తించడం తద్వారా మాతృ , శిశు మరణాల నివారణ , 10 సం. నుండి 19 సం. వయస్సు గల కిశోర బాలికల్లో రక్తహీనత ను అధిగమించే దిశగా చర్యలు చేపట్టి పౌష్టికాహారం ఆవశ్యకత , యుక్త వయస్సు వివాహాల వలన ఆరోగ్యం పై చూపే పరిణామాల పై అవగాహన కల్పించడం మొదలగు లక్ష్యాలను వివరించి అవి పురోగతి చెందేలా కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టాలని , ప్రతి నెలా ఈ సమావేశాలు నిర్వహించి చర్చించిన అంశాలకు సంబందించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్ పి టి సి సభ్యులు అక్కేన. గణేష్, సూపర్ వైజర్ సత్యవతి, ఎ ఎన్ ఎమ్ చిన్నమ్మలు , సి హెచ్ ఒ సోనియా, ఆశాకార్యకర్త లు రామలక్ష్మి , చిన్నమ్మలు, అంగన్వాడీ కార్యకర్త పుష్ప కుమారి పాల్గొన్నారు.

## హైస్కూల్ కీ కంప్యూటర్ లు వితరణ



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కొత్తకోట హైస్కూల్ కు ఎన్ఆర్ఐ సినరేజెస్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ మూడు కంప్యూటర్ల విరాళంగా అందించారు.వీటిని ప్రభుత్వం ధర్మ శ్రీ లాంచనంగా ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ నడిపిస్తున్న శ్రీరామ్ ఇక్కడ విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కనిపించేందుకు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ కమిటీ చైర్మన్ అడ్డురి నానాజీ, హెచ్ఎం సత్యారావు,ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## సింహగిరి వైభవాన్ని ప్రపంచమంతా చాటి చెప్పండి

సింహాచలం, (విశాఖ సమాచారమ్): మన సంస్కృతి సాంప్రదాయాలను ఖండాంతరాలు దాటి చాటి చెప్పడం గర్వించదగ్గ విషయమని

సింహాచలం దేవస్థానం ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసా చార్యులు కొనియాడారు. ఆధ్యాత్మిక ,సాంస్కృతిక రంగాల్లో సేవలు, నైపుణ్యం పూర్వజన్మ సుకృతం అని ఆయన పేర్కొన్నారు .విశాఖ నుంచి దేశ, అంతర్జాతీయ కళా ప్రదర్శనలు ఇస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కు చెందినటువంటి బాల కళాకారులను బుధవారం ఆలయ ప్రాంగణంలో శ్రీనివాసా చార్యులు,అధికారులు చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితుడు అని, కళాకారులు తమ ప్రదర్శనలు ద్వారా సింహగిరి వైభవాన్ని ప్రపంచమంతా చాటి చెప్పండి అని పిలుపు నిచ్చారు. ఇటీవల ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొన్న మాన్యా సంఘవి, పూజిత ,చందన లక్ష్మి, స్నేహిత ,అదేవిధంగా ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శన ఇచ్చిన నేహా అక్షయ ఈ బృందం కోఆర్డినేటర్ కల్పనా సంఘవి కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్ లు సింహాద్రి నాధుడు ను దర్శించుకోవడం జరిగింది..సింహాద్రి నాధుడు కళ్యాణం తో పాటు ఇతర ఉత్సవాల్లో కూడా తమ బృందం సింహగిరి పైన, కొండ పైన ప్రదర్శనలు ఇవ్వడము జరిగింది అని వీరు ఆలయ అధికారులు కు తెలిపారు..

సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై కళా ప్రతిభను నిరూపిస్తున్న చిన్నారులు విశాఖ వాసులు కావడం గర్వించదగ్గ విషయం అన్నారు సింహాచలం దేవస్థానంలో కూడా అనేక ఆధ్యాత్మిక ఉత్సవాల్లో కళా ప్రదర్శనలకు ప్రాధాన్యతనిస్తూ ఉత్తరాంధ్ర కళాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ నేపద్యంలో ప్రదర్శనలు ఇచ్చిన పలువురు కళాకారులు ను ఆలయ ఏఈఒ నర్సింహా రాజు, దేవాలయ ఇన్స్పెక్టర్ సిరిపురపు కనకరాజు శ్రీను బాబు చేతుల మీదుగా వీరిని ఘనంగా సత్కరించారు.

## సబ్ 10కె సెగ్మెంట్‌లో హాట్కే లాంచ్ మోటో ఈ13తో సంచలనం సృష్టించిన మోటోరోలా

**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ రంగంలో అప్రతిహతంగా దూసుకుపోతున్న బ్రాండ్ మోటోరోలా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన మోడల్స్ ని వినియోగదారులకు అందించిన మోటోరోలా.. ఇప్పుడు తన సరికొత్త ఈ సిరీస్ ఫ్రాంఛైజీలో మోటో ఈ13ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆల్-ఇన్-వన్ స్మార్ట్‌ఫోన్. ఈ సెగ్మెంట్ ని 4జీబీ ర్యామ్ తో రూపొందించింది. ఇందులో యూనిసోక్ టీ606 ఆక్టా కోర్ ప్రాసెసర్ మరియు 64జీబీ స్టోరేజ్‌తో బలమైన "హాట్‌కే" పనితీరును నిర్ధారిస్తుంది.

అంతేకాకుండా ఎక్కువసేపు ఛార్జింగ్ వచ్చేందుకు ఇందులో 5000ఎమ్ఏహెచ్ ఉంది. దీనివల్ల స్మార్ట్ ఫోన్ ఛార్జింగ్ 36 గంటలకు పైగా వస్తుందిలి. ఈ స్మార్ట్‌ఫోన్ రెండు వేరియంట్‌లలో లభ్యం అవుతుంది. రూ. 6,999 మరియు 4GB+64GB వేరియంట్‌కు రూ.7,999 ధరతో అందుబాటులో ఉన్నాయి.

మోటో ఈ13 అన్ని విధాలుగా అందరకి పర్ఫెక్ట్ గా సరిపోతుంది. సాగసైన, స్టైలిష్ మరియు ప్రీమియం డిజైన్ మీ ప్రయాణంలో ఉన్న స్టైల్ కోరికల కోసం అందంగా తయారు చేయబడింది. అంతేకాకుండా శక్తిమంతమైన 6.5" ఐపీఎస్ ఎల్ సీడీ డిస్‌ప్లే స్క్రీన్ స్మార్ట్‌ఫోన్‌కు మరింత స్పార్క్‌ను జోడిస్తుంది.

అంతేకాకుండా, మోటో ఈ13 డాల్బీ... అట్మోస్ ఆడియోతో మల్టీడైమెన్షనల్ ఆడియో-విజువల్ అనుభవాన్ని అందిస్తుంది. మీరు ఎంతగానో ఇష్టపడే ఆర్టిస్ట్‌లకు మిమ్మల్ని మరింత చేరువ చేసేలా, మీకు ఇష్టమైన పాటల్లో మునుపెన్నడూ లేనంత డెప్త్, స్పష్టతను అందిస్తూ కొత్త స్థాయి భావోద్వేగాలను అన్‌లాక్ చేస్తుంది.

మరోవైపు ఈ స్మార్ట్ ఫోన్ లో సరైన కనెక్షన్‌లను కలిగి ఉండటం గురించి మీరు చింతించాల్సిన అవసరం లేదు. మీరు డ్యూయల్-బ్యాండ్ Wi-Fi (5GHz మరియు 2.4%Ghz రెండూ) మద్దతుని పొందుతారు. ఈ విభాగంలో మొదటిది అనుకూలమైన యూఎస్ బి టైప్-C 2.0 కనెక్టర్ మరియు బ్లూటూత్ 5.03 వైర్‌లెస్ టెక్నాలజీ ఉన్నాయి.

ఇక మీ సోషల్ మీడియా ఖాతాలో మీకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను పోస్ట్ చేసేందుకు ఈ స్మార్ట్ ఫోన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో 13 మెగా పిక్సెల్ ఏఐ- పవర్డ్ కెమెరా సిస్టమ్‌తో మీ ఉత్తమ ఫోటోలను షూట్ చేసుకోవచ్చు. ఆటో స్మైల్ క్యాప్చర్ వంటి తెలివైన ఫీచర్‌లతో, ఫ్రేమ్‌లోని ప్రతి ఒక్కరూ నవ్వుతున్నప్పుడు 13 మెగా పిక్సెల్ కెమెరా గుర్తిస్తుంది మరియు ఫోటోలను తీస్తుంది. ఫేస్ బ్యూటీ మరియు పోర్ట్రెయిట్ మోడ్ వంటి ఇతర ఫీచర్లు మీ ఫోటోలను ఆటోమేటిగ్గా మెరుగుపరుస్తాయి, కాబట్టి మీరు వేలితో నొక్కకుండానే అందమైన షాట్‌లను పొందుతారు.

# 10న మెగా రక్తదాన శిబిరం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడ జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్), రెడ్ క్రాస్ సొసైటీ, మాణిక రెడ్డి హెల్త్ ఫౌండేషన్ సంయుక్తంగా 10-02- 2023న ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఎం. కమల కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపల్ డా.మాట్లాడుతూ "క్లిష్ట సమయాల్లో అతి ముఖ్యమైన అంశం రక్తం సరైన సమయంలో లభించడం ఇలాంటి రక్తదానం చేయడం అనేది ఒక మహా గొప్ప అవకాశం,ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టే రక్తదానం అన్నిటికన్నా అమూల్యమైన పని ,ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మొత్తం 295 ఎన్ఎస్ఎస్ యూనిట్లు కలిగి ఉన్నాయి వాటిలో ఎంఎస్ఎన్ తరఫున రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ప్రస్తుతం ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం నిజంగా హర్షదాయకం,క్యాంపస్ విద్యార్థులతో పాటు అఫ్లియేటెడ్ కళాశాలకు సంబంధించిన వారు కూడా ఈ మెగా బ్లడ్ బ్యాంక్ డ్రైవ్ లో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు డా. ఎల్ మధు కుమార్,వి. శ్రీనివాసరావు,రెడ్ క్రాస్ సొసైటీ మరియు మాణికి రెడ్డి హెల్త్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ, డా.అజయ్ రతన్,డా. స్టీఫెన్,డా.హారిక, కే.వరప్రసాద్, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత ఛాయాచిత్రకారుడు బండి రాజన్ బాబు



దృశ్య ప్రధానమైన ఛాయాగ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకొచ్చేది అరకులోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల ఛాయా చిత్రాలు ఇంకా న్యూడ్ (నగ్న) ఛాయాచిత్రాలు. నలుపు తెలుపు ఛాయాగ్రహణంలో వెలుగు నీడలతో ఆడుకున్నారు. చిన్న పిల్లలు మెట్లు ఎక్కుతున్న చిత్రంలో ఈ వెలుగు నీడల సౌందర్యం స్ఫుటంగా వ్యక్తమౌతుంది.

మంచి చిత్రకారుడు కావల్సిన రాజన్ బాబు కుంచె నుంచి కెమేరాకు పరిణతి చెందిన వైనం ఆసక్తికరంగా ఉంటుంది. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువుతున్నప్పుడు తన కజిన్ బహూకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రాలు పెక్కుమంది ప్రశంసలు అందుకొని రాజన్ లోని ఛాయాగ్రాహకుడిని వెలికి తీసింది. హైదరాబాదులోని J.N.T.U.Fine Arts Collegeలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయం లో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రాహకుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ARPSను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజ్ రాజన్ ను కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో విలక్షణమైన తరగతి (Distinction) లో ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటోగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టూడియో స్థాపించి, దరిమిలా Rajan'o School of Photography ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయాగ్రాహకులుగా తీర్చిదిద్దారు.

ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయాచిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. A.P. State Academy Of Photography కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత Lens Light అనే ఛాయాగ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు.

డిజిటల్ ఛాయాగ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్‌రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానం లో, చిత్రం లో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటాల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చును. ఫొటోషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యంతో. తన ఛాయాచిత్రాలను పలు మార్లు One man show లో ప్రదర్శించి, పలువురి ప్రశంసలందుకున్నారు. రాజన్ తీసిన నగ్న చిత్రాలలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు లేదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి.

కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయాగ్రహణ పాఠాలలో భాగంగా బోధించటానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్రకారులలో హోదాకు చిహ్నమైన Hasselblad-medium-format camera కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా Asahi Pentax నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ Canon 400D వాడే వారు.

ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన Industrial Photographyలో కూడా రాజన్ తన సత్తా చూపారు. ఈ రంగం లో, Andhra Pradesh Dairy Development Corporation, the National Mineral Development Corporation, E.C.I.L., Vizag Shipyard వంటి సంస్థలు తన ఖాతాదారుల చిట్టాలో ఉన్నాయి.నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉందంటాడు రాజన్. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందులోని వ్యాకరణమే Composition, Color, Space, Form, Proper Exposure, Angle and Light అంటారు. ఈ మెళకువ గ్రహించినవాడు మంచి ఛాయాగ్రాహకుడవుతాడని రాజన్ చెప్పేవారు.

పిక్టోరియల్ ఫొటోగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న అనారోగ్యంతో, తన 73వ ఏట, హైదరాబాదులో మరణించాడు. దివంగత రాజన్ కు భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9676683631

# భూ హక్కు పత్రాలు శతశాతం పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం జగనన్న భూహక్కు పథకం ద్వారా భూములు రీసర్వే చేసి అందజేస్తున్న భూ హక్కు పత్రాల పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. రీ సర్వేకు సంబంధించి ప్రతి మండలానికి ప్రత్యేకంగా నియమించిన డిప్యూటీ తహశీల్దార్లతో బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం భూ రికార్డులను శుద్ధీకరణ చేసిన అనంతరం, భూముల రీ-సర్వే చేసి భూ హక్కు పత్రాలు తయారు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మొదటి దశలో నిర్వహించిన రీ-సర్వే అనంతరం ప్రభుత్వం నుండి వచ్చిన భూ హక్కు పత్రాలను వెంటనే భూయజమానులకు అందజేయాలని తెలిపారు. రెండురోజులలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. మొదటి దశలో ముద్రితమైన కొన్ని పత్రాలలో తప్పులు ఉన్నవాటిని సరిచేసి వచ్చిన భూరికార్డులను వెంటనే భూ యజమానులకు అందజేయాలన్నారు. మొదటి విడతలో తప్పులు సరిదిద్ది వచ్చిన భూ హక్కు పత్రాలను తప్పుల సాకుతో తిరస్కరించడం సరికాదని, భూ హక్కు పత్రాలు అందజేయక పోవుటకు సరైన కారణం తెలియజేయాలని తెలిపారు. మొదటి దశలోనే భూరికార్డులను సరిగా రూపొందిస్తే భూ హక్కుపత్రాలలో తప్పులు వచ్చే అవకాశం ఉండదన్నారు. భూరికార్డుల తయారీలో కీలకమైన గ్రామరెవిన్యూ అధికారులు సరైన వివరాల నమోదులో అలసత్వం వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.సి. ఇ డివిజినల్ మేనేజరు మూర్తి, డి&హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, డి.ఐ.ఒ. రామకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.


## తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం చేతకాకపోతే మంత్రి అమర్నాథ్ రాజీనామా చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీనీ తెరిపించడం చేతకాక పోతేఅనకాపల్లి శాసనసభ్యుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు డిమాండ్ చేశారు. బుధవారం తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, నల్ల బెల్లం ప్యాంట్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ జరిగింది. స్థానిక రింగ్ రోడ్డుజంక్షన్ నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా సాగి ఎన్టీఆర్ జంక్షన్ మీదుగా నెహ్రూ జంక్షన్ కు చేరుకుంది . అక్కడ ర్యాలీలోని కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించాలనినల్ల బెల్లంపల్లి ఆంక్షలు ఎత్తివేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అనకాపల్లి నడిబొడ్డున వైఎస్ జగన్ మోహన్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీపై ఇచ్చినా హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

మంత్రి గుడివాడ అమర్నాథ్ కు కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ అనకాపల్లి రైతులపై లేదనీ ఆరోపించారు అనకాపల్లి వివి రమణకో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీనీ వెంటనే తెరిపించాలని, నల్లబెల్లం పై నిషేధం ఎత్తివేయాలినీ డిమాండ్ చేశారు. నల్ల బెల్లం పేరుతో చెరకు రైతులను, వర్తకులను ఎక్సైజ్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు . మంత్రి అమర్నాథ్ వలన 13000 మంది చెరకు రైతులు నష్టపోతున్నారు అన్నారు. మంత్రి అమర్నాథ్ విస్సన్నపేట భూములపై ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. అనకాపల్లి అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరారు. మానవహారం అనంతరం తెదేపా నాయకులు చెరకు రైతులు ఆర్డీవో కార్యాలయముకు చేరుకొని ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకుడు బోర్ర నాగరాజు పార్టీ నాయకులు కో ట్ని బాలాజి, మాదంశెట్టి నీల బాబు, మళ్ళ సురేంద్ర, కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, వేగి గోపి, పెంటకోట రాము,కొణతాల శ్రీనివాసరావు, పోలారపు త్రినాధ్, సబ్బవరపు గణేశ్, అక్కు నాయుడు, సురే సతీశ్, ఎంపీటీసీ విజయ్, తలారి కాశీ నాయుడు పిట్ల రాజు,పెద్దఎత్తున టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



లిస్ట్ ఆఫ్ అవుట్ - పేషంట్ డిపార్ట్‌మెంట్స్ పనిచేయు వారములు వివరములు - కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం

List of Out Patient Departments, King George Hospital, Visakhapatnam

| OPD NO. | NAME OF OPD / డిపార్ట్‌మెంట్ పేరు | | TIMINGS | DAYS |
|---|---|---|---|---|
| 1 | OP REGISTRATION | ఓపి రిజిస్ట్రేషన్ | 8 AM TO 1 PM | MONDAY TO SATURDAY |
| | IP REGISTRATION | ఐపి రిజిస్ట్రేషన్ | 24 HOURS | DAILY |
| 2 | CASUALTY | క్యాజువాలిటీ | 24 HOURS | DAILY |
| 3 | PHARMACY | ఫార్మసీ | 24 HOURS | DAILY |
| | PHARMACY | ఫార్మసీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 4 | DENTAL OP | డెంటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO THURSDAY & SATURDAY |
| 5 | PHARMACY STORE | ఫార్మసీ స్టోర్ | 10 AM TO 5 PM | 10 AM TO 5 PM |
| 6 | EMERGENCY OT | అత్యవసర ఒటి | 24 HOURS | 24 HOURS |
| 7 | INJECTION ROOM | ఇంజక్షన్ రూమ్ | 8 AM TO 2 PM | 8 AM TO 2 PM |
| 8 | NEURO MEDICINE OP | న్యూరో మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 8 | NEURO SURGERY OP | న్యూరో సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CARDIOLOGY OP | కార్డియాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CTVS OP | సి టి వి యస్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY,WEDNESDAY,SATURDAY |
| 9 | GENERAL SURGERY OP | జనరల్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 10 | ORTHOPAEDIC OP | ఆర్థోపెడిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11 | PHYSIOTHERAPY | ఫిజియోథెరపీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11A | AYURVEDIC OP | ఆయుర్వేదిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 12 | UROLOGY OP | యూరోలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 12 | PSYCHIATRY OP | సైకియాట్రీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 13 | X-RAY | ఎక్స్-రే | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 14 | PEDIATRIC SURGERY | పీడియాట్రిక్ సర్జరీ | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | MEDICAL ONCOLOGY OP | మెడికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | RADIO THERAPY | రేడియోథెరపీ | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 14 | SURGICAL ONCOLOGY OP | సర్జికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, SATURDAY |
| 15 | GENERAL MEDICINE OP | జనరల్ మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 16 | ANTENATAL OP | యాంటీనేటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 17 | GYNECOLOGY OP | గైనకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 18 | FAMILY PLANNING OP | ఫ్యామిలి ప్లానింగ్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 19 | PEDIATRICS OP | పీడియాట్రిక్స్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 20 | TB CONTROL | టి బి కంట్రోల్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 21 | IRCU WARD | ఐ ఆర్ సి యు వార్డు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 22 | STD OP | యస్ టి డి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 23 | TRICU | టి ఆర్ ఐ సి యు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 24 | ENDOCRINOLOGY OP | ఎండోక్రైనాలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | WEDNESDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY(LIVER)OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ (లివర్) ఓపి | 8 AM TO 2 PM | MONDAY |
| 24 | PLASTIC SURGERY OP | ప్లాస్టిక్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | NEPHROLOGY OP | నెఫ్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, FRIDAY |
| 25 | DERMATOLOGY OP | డెర్మటాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 26 | CLINICAL LABORATORY | క్లినికల్ ల్యాబొరేటరీ | 24 HOURS | DAILY |
| 27 | BLOOD CENTRE | బ్లడ్ సెంటర్ | 24 HOURS | DAILY |
| 28 | CARDIOLOGY WARD | కార్డియాలజీ వార్డ్ | 24 HOURS | DAILY |
| 29 | RADIOLOGY (SCAN) | రేడియాలజీ ( స్కాన్) | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 30 | OPHTHAMOLOGY OP | ఆప్తమాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 31 | NUCLEAR MEDICINE | న్యూక్లియర్ మెడిసిన్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 32 | ART CENTRE OP | ఎ ఆర్ టి సెంటర్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 33 | DEIC OP | డి ఈ ఐ సి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 34 | ALCOHOL DRUG & DE-ADDICTION CENTRE OP | ఆల్కహాల్ డ్రగ్ & డీ-అడిక్షన్ సెంటర్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |

*SUNDAY OP HOLIDAY.
*24 HRS IN-PATIENT CASE SHEETS COUNTER WILL BE AVAILABLE

SUPERINTENDENT
KING GEORGE HOSPITAL
VISAKHAPATNAM

## ఇద్దరు గిరిజన బాలికల పై అత్యాచారం పాల్పడిన వ్యక్తి కి జైలు శిక్ష



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇద్దరు గిరిజన బాలికల మీద తే 01/01 న అత్యాచారం జరిగిన నేరంపై నమోదు కాబడిన వ్యక్తులకు జైలు శిక్ష పడినట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు. అయిన కేసులో కురుపాం పి.ఎస్. క్రైం నంబరు 1/22 అండర్ సెక్షన్ 376, 341, 419, 384, ఐపిసి అండ్ సెక్షన్ 4 ఆఫ్ కేసలో ముద్దాయి అయిన వెలగాడ రాంబాబు S/o మనోహర్, చినమేరంగి వారి కేసులో జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు విజయనగరం వారు ముద్దాయిపై ఉన్న ఒక్కో సెక్షన్ ను విచారించి సెక్షన్ 341 ఐ.పి.సి కి ఒక నెల జైలు శిక్ష, రూ.500 లు జరిమానా, సెక్షన్ 384 ఐ.పి.సి కి మూడు సంవత్సరములు జైలు శిక్ష, రూ.1000 లు జరిమానా, సెక్షన్ 419 ఐ.పి.సి కి మూడు సంవత్సరములు జైలు శిక్ష, రూ. 1000 లు జరిమానా, సెక్షన్ 506 (2) ఐ.పి.సి కి మూడు సంవత్సరములు జైలు శిక్ష, రూ. 1000 లు జరిమానా, సెక్షన్ 376 ఐ.పి.సి అండ్ సెక్షన్ 4 ఆఫ్ ఫోక్సో ఏక్ట్ లో జీవిత ఖైదు, రూ.20,000/-లు జరిమానా, ఎస్సీ, ఎస్టీ కోర్టు అండ్ ఇన్చార్జ్ స్పెషల్ ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ జడ్జి షేక్ సికిందర్ భాషా గారు 07.02.2023 మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో బాధితులకు ఒక్కొక్కరికి రూ.5,00,000/- లు చొప్పున ఇద్దరికి రూ.10,00,000/-లు నష్టపరిహారం అందించాల్సిందిగా తీర్పు వెలువరించారు.

## 104 జిల్లా మేనేజర్‌గా దుర్గా ప్రసాద్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 104 వాహనాల జిల్లా మేనేజర్ గా పూసర్ల వెంకట దుర్గా ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లాలో పనిచేస్తూ పదోన్నతిపై జిల్లా మేనేజర్ గా నియమితులు అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. 104 వాహన సేవలు బాగా మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పెరూలో బర్డ్ ఫ్లూ కలకలం



కరోనా.. ఈ మహమ్మారితో ప్రపంచ దేశాలు అతలాకుతలమయ్యాయి. ఈ వైరల్ దెబ్బకు ఎంతో మంది చనిపోయారు. కొవిడ్ కారణంగా అనేక దేశాల్లో లాక్ డౌన విధించారు. దీంతో చాలా దేశాలు ఆర్థికంగా దెబ్బతున్నాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. అయితే తాజాగా మరో వైరస వేగంగా వ్యాపిస్తుంది. అదే బర్డ్ ఫ్లూ.. ఈ వైరస్ ఎక్కువగా పక్షులకు వస్తుంది. కానీ తాజాగా సముద్ర సింహాలు కూడా బర్డ్ ఫ్లూ బారిన పడ్డాయి.

585 సముద్ర సింహాలు పెరూలోని 8 తీర ప్రాంతాల్లో చనిపోయిన పక్షులు, సముద్ర సింహాలను పరీక్షిస్తే..అవి బర్డ్ ఫ్లూ ద్వారా మృతి చెందినట్లు సెర్నాన్ప్ నేచురల్ ఏరియా ప్రొటెక్షన్ ఏజెన్సీ పేర్కొంది. ఎనిమిది రక్షిత తీర ప్రాంతాలలో 55,000 చనిపోయిన పక్షులను పూడ్చి పెట్టారు. 585 సముద్ర సింహాలను కూడా పూడ్చేశారని సెర్నాన్ప్ సహజ ప్రాంతాల రక్షణ సంస్థ తెలిపింది. చనిపోయిన పక్షులలో పెలికాన్‌లు, వివిధ రకాల గల్లు, పెంగ్విన్‌లు ఉన్నాయని సెర్నాన్ప్ ఒక ప్రకటనలో వివరించింది. చనిపోయిన సింహాల్లో H5N1 వైరస ఉన్నట్లు ల్యాబ్ పరిక్షల్లో తేలిందని తెలిపారు.

37,000 కోళ్లు పెరూ నేషనల్ ఫారెస్ట్ అండ్ వైల్డ్ లైఫ్ సర్వీస్ (%హజు=ఖీూ=%) బీచ్‌లో సముద్ర సింహాలు, సముద్ర పక్షులకు దూరంగా ఉండాలని సూచించింది.డిసెంబరులో పెరువియన్ అధికారులు గతంలో వన్యప్రాణులను ప్రభావితం చేసిన బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్ల ఫారమ్‌లో 37,000 కోళ్లను చంపారు. వ్యాధి సోకిన పక్షులను చంపడం అనేది ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వ్యాప్తిని నియంత్రించడానికి సాధారణ చర్యగా పరిగణిస్తారు.

2021 చివరి నుంచి 2021 చివరి నుంచి యూరప్ లో బర్డ్ ఫ్లూ పెరుగుతోందట. ఉత్తర, దక్షిణ అమెరికాల్లో ఈ వ్యాధి ఉందట. ఈ వైరస ఇది వరకు పక్షి చెందిన వాటికి మాత్రమే వ్యాపించేది.. కానీ ఇప్పుడు జంతువులకు కూడా వ్యాధి వ్యాపిస్తుంది. ఇటీవల బ్రిటన్‌లోని నక్కలు, ఫ్రాన్స్‌లోని పిల్లిలో ఈ వైరస్ ను గుర్తించారు.

# రీ సర్వే పక్కాగా నిర్వహించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీసర్వే పక్కాగా నిర్వహించాలని సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ తెలిపారు. రీ సర్వేకు సంబంధించి ప్రతి మండలానికి ప్రత్యేకంగా నియమించిన డిప్యూటీ తహశీల్దార్ల కు కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వర్కుషాపులో ఆయన పాల్గొన్నారు. ఈ వర్కు షాపులో సంయుక్త కలెక్టరు మాట్లాడుతూ సుమారు వంద సంవత్సరాల తరువాత ఇప్పుడు భూముల సర్వే జరుగుతున్నదని, ఇప్పుడు తయారు చేసిన సర్వేరికార్డులే రానున్న వంద సంవత్సరాలకు ప్రామాణికమని తెలిపారు. కావున పక్కాగా సర్వే నిర్వహించి సాగుదారులకు తప్పులులేని భూ హక్కు పత్రాలను అందించాలని తెలిపారు. సర్వే కు సంబంధించి ప్రాధమికంగా తయారు చేసే రికార్డులే కీలకకమని, ఫీల్డ్ లో భూమిపై సాగులో ఉన్నవారి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. మ్యుటేషన్స్, పంపకాలు మొదలైనవి ప్రాదమిక దశలోనే పూర్తిచేస్తే పని సులభతరమవుతుందని, తరువాత కరెక్షన్స్ కు అవకాశం ఉండదన్నారు. మొదటి దశలో విలేజి, హేబిటేషను సరిహద్దులు గుర్తించాలని, అదేవిధంగా ప్రభుత్వ భూములకు కూడా సరిహద్దులను గుర్తించి, వివరాలను ముందుగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే జరుగు విధానంపై అవగాహన కల్పించి, డిప్యూటీ తహశీల్దార్లు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.సి. ఇ డివిజనల్ మేనేజరు మూర్తి, డి%డ%హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, డి.ఐ.ఒ. రామకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఈనెల 18 నుండి మహాశివరాత్రి వేడుకలు

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పిఠాపురం పాదయాక్షేత్రంలో పాదగయ క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తరపున చేసిన సూచనలు పరమ పవిత్రమైన పాదయాక్షేత్రంలో ఈనెల 18వ తేదీన మరియు 19న మహాశివరాత్రి మరియు రథోత్సవం సందర్భంగా సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తీసుకొను తగు రక్షణ మరియు సేవా కార్యక్రమాలు కొరకు జిల్లా ఉన్నత అధికారులకు వినతి పత్రం అందించడం జరిగింది .

దూర ప్రదేశాల నుండి తరలివచ్చే భక్తుల రద్దీ దృశ్య సామాన్య భక్తులకు లైనులో ఎక్కువ సేపు వేచి ఉంచకుండా త్వరగా దర్శనం సౌకర్యం కల్పించే ఏర్పాటు చేయాలి విఐపి దర్శనాల వల్ల సామాన్య భక్తులు ఎట్టి పరిస్థితిలో నీ ఇబ్బంది పడకూడదు దానికి తగు ఏర్పాట్లు చేయాలి శివరాత్రి ఉత్సవాలలో అధికంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం మంచినీరు సౌకర్యం ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయవలెను ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాద సౌకర్యం కల్పించాలి భక్తులకు ప్రథమంగా ఆలయ పరిసర ప్రాంతాలలో వైద్య సౌకర్యం కల్పించాలి వృద్ధులకు గర్భిణీలకు చిన్న పిల్లలతల్లులకు ప్రత్యేక దర్శనం సౌకర్యం ఏర్పాటు చేయాలి అలాగే జాతరలో ఎక్కువగా అన్యమతార ప్రచారం జరుగుతున్నది దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి భక్తులకు క్యూలైన్లో ఏర్పాట్లు తగిన విధంగా చేయవలెను ఆలయ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించేలా తగు సిబ్బందిని ఏర్పాటు చేయాలి స్త్రీలకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది భక్తుల పట్ల స్నేహపూర్వకంగా మెలిగి ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూడాలి పిఠాపురం టౌన్ లో శివరాత్రి జరిగే రోజుల్లో మద్యం అమ్మకాలు నిలిపి జాతరలో తిరిగే స్త్రీలకు కలుగుతున్న ఇబ్బందులను అరికట్టాలి ముఖ్యంగా జాతరలో అల్లరి మూకలు వల్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పై అన్నిటిని నియంత్రించేందుకు స్పెషల్ టీం ని ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా ఉన్నతాధికారులు అందరినీ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కోరడం జరిగింది.

# ఏపీలో రేషన్ అక్రమాలకు చెక్: సివిల్ సప్లయిస్ వాహనాలకు జియో ట్యాగింగ్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. ప్రతిపక్షాలు పౌర సరఫరా వ్యవస్థ పై విమర్శలు చెయ్యటానికి తావు లేకుండా, అలాగే ఏపీలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసేలా చర్యలు చేపట్టింది . అందులో భాగంగా రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ ను నేడు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.

పౌర సరఫరా వ్యవస్థను గాడిలో పెట్టేలా ఏపీ ప్రభుత్వ నిర్ణయాలు పౌర సరఫరాల వ్యవస్థలో ఇప్పటికే రైతులకు మేలు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. దళారులు, మిల్లర్లతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ధాన్యం సేకరించి నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నారు. ఇక తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ అక్రమాలకు చెక్ పెట్టడానికి కూడా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది ఏపీ ప్రభుత్వం.

అన్ని సివిల్ సప్లై వాహనాలకు జియో ట్యాగింగ్ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విజయవాడలో బుధవారం సివిల్ సప్లై కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పౌర సరఫరా ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షించడానికి కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాదు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం దారి మళ్ళిన క్షణాల్లో సమాచారం అందుతుందని, అన్ని సివిల్ సప్లై వాహనాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేశామని, తద్వారా వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వెల్లడించారు.

ఆన్లైన్ నిఘా వ్యవస్థ ద్వారా అక్రమాలకు చెక్ రేషన్ సరుకులు రవాణా పంపిణీలో అక్రమాలకు పటిష్టమైన ఆన్లైన్ నిఘా వ్యవస్థ ద్వారా చెక్ పెట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇక ఇదే సమయంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైన విరుచుకుపడిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సివిల్ సప్లై శాఖలో అప్పులు పెరగడానికి చంద్రబాబునే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డు మెంబర్ గా కూడా గెలవలేని వ్యక్తి నారా లోకేష్ అంటూ వ్యాఖ్యలు చేసిన ఆయన లోకేష్ పాదయాత్ర పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు.

విజయవాడ కేంద్రంగా రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం రైస్ మిల్లుల నుంచి ఎఫ్సీఐ గోడౌన్ కు, పౌరసరఫరాల గోడౌన్ లకు, అక్కడనుండి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, ఇక్కడి నుంచి రేషన్ షాపులకు రవాణా అవుతుంది. అయితే ఈ సరఫరా గొలుసులో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా విజయవాడ కేంద్రంగా రాష్ట్రస్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు వాహనాల కదలికలను మానిటర్ చేస్తూ ఉంటారు.

# అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారణ ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వచ్చే నెలలో జరుగు శ్రీ నూకంబికా అమ్మవారి కొత్త అమావాస్య పండగ సందర్భంగా శ్రీ నూకంబికా మాలధారుల సంఘం వ్యవస్థాపకులు పాలిమేర శ్రీను ఆధ్వర్యంలో 41వరోజు గాను మంగళవారం అమ్మవారి సన్నిధిలో భక్తులు శ్రీ నూకాంబిక మాలలు వేసుకోవడం ప్రారంభమైంది. 21 రోజులు మాలధారణ వేసుకునే వారు వచ్చే నెలఒకటో తేదీన,తొమ్మిది రోజులు మాలధారణ వేసుకునుటకు వచ్చేనెల13వ తారీఖున అమ్మవారి మాలలు వేసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఆలయ అర్చకులు సందీప్ శర్మ, బోసు 15 మంది నోకఅమ్మవారి భక్తులకునూకాంబిక మాలలు వేశారు. మాలదారులు నూకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో అమ్మవారిని ప్రతినిత్యం కొలిచేందుకు నూకాంబిక మాల ధారణ కమిటీ ఆధ్వర్యంలో నూకాంబికా అమ్మవారితో పాటు అష్టాదశ పీఠాలలోనే అమ్మవార్లతో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేశారు. ఏడు అడుగుల పోతురాజు విగ్రహం కూడా కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ కన్వీనర్ పాలిమేర శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయల తో ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాండ్రేగుల శ్రీరామ్ అనే



భక్తుడు తన వంతు ఆర్థిక సాయం అందజేశారు అని చెప్పారు. శిల్పకళాకారుడు ఆళ్ల సాయి ఈ అమ్మవార్లను రూపొందించారని ఆయన తెలిపారు. ఈ భారీ సెట్టింగ్ తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంగణం లో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు ఉచిత మోటారు వాహనాల మంజూరు సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈరోజు జరిగిన ఇంటర్వ్యూలకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 132 మంది హాజరైనట్లుగా తెలిపారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు సదరం పరీక్షలు నిర్వహించి ఉచిత మోటారు వాహనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి అర్హులైన వారందరికీ అవగాహన కల్పించాలన్నారు. వచ్చినవారికి ఎటువంటి అసౌకర్యం కలవకుండా టెంట్లు కుర్చీలు తాగునీరు నట్లు చెప్పారు. మోటార్ వాహనాలకు 152 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 132 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అధికారులు వారిని పరీక్ష చేసి అర్హులైన వారికి మోటార్ వాహనాలు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వృద్ధుల సంక్షేమ శాఖ మేనేజర్ జి వి బి జగదీష్, డిఆర్డిఏ పిడి లక్ష్మిపతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి టి అజయ్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఎం.వి. ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థతపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం /మక్కువ, (విశాఖ సమాచారమ్):** మక్కువ మండలం కోన గ్రామ మండల పరిషత్తు ప్రాధమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తక్షణం స్పందించి వైద్య ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల అస్వస్థతపై జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, తహశీల్దార్ లను హుటాహుటిన పాఠశాలకు వెళ్లాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా వైద్యులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్తితి తెలుసుకున్నారు. విద్యార్థుల పరిస్థితిపై తాసిల్దార్ మరియు ముగ్గురు వైద్య అధికారులను పంపించి ఆరా తీశారు. 22 మంది పిల్లలు మధ్యాహ్నం ఆహారం తీసుకున్నానంతరం అస్వస్థకు గురయ్యారని, అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఐదు నుంచి 6 గురు విద్యార్థులు వాంతులు, చిన్నపాటి కడుపు నొప్పుతో బాధపడ్డారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని 144 మంది విద్యార్థులు తీసుకున్నారని ఆయన తెలిపారు. ఘటన స్థలానికి పంపించారు పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని అవసరమైన మందులు తో వెళ్లాలని ఆదేశించడం అంతేకాకుండా ఐదు అంబులెన్స్ లను కూడా పంపించారు. తీవ్రత లేదని వైద్యులు తెలిపారు. విద్యార్థులు క్షేమంగా ఉన్నారని, ఎటువంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పారు. వైద్య సిబ్బంది పూర్తిగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గ, బలిజీపేట మండలం, పలగర సచివాలయం పరిధిలో 185వ రోజున ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారి సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ఎస్సీ కాలనీ, గుడివాడ కాలనీ కొట్టిస కాలనీలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించేసిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సుపరిపాలనతో ప్రజలందరి నమ్మకాన్ని చూరగొన్న ఏకైక ప్రభుత్వం మన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అని, ప్రజల ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలను తెలియచేసి ఏటువంటి మధ్యవర్తులు ప్రమేయం లేకండా, అవినీతికి అస్కారం ఇవ్వకుండా అర్హులు అందరికీ సంక్షేమం పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎం గా వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రతీ గడపన ప్రజల వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్త హీనత నివారణ ధ్యేయం కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రక్త హీనత నివారణ ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ పనితీరును జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రక్త హీనత నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణకు తీసుకుంటున్న చర్యలు, మందుల వినియోగం, అవగాహన కార్యక్రమాలు పరిశీలించాలని ఆయన అన్నారు. 10 నుండి 19 సంవత్సరాల కిషోర్ బాలికలపై శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, ప్రసవానికి ముందు, తరువాత పరిస్థితులు గమనించాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పోషకాహార వివరాలు గమనించాలని ఆయన అన్నారు. రక్త హీనత పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులకు వివరాలు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. హై రిస్క్ గర్భిణీలపై ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. మాతృ మరణాలు గణనీయంగా తగ్గాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మాతృ మరణంపై స్పష్టమైన ఆడిట్ జరగాలని ఆయన అన్నారు. హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. హై రిస్క్ కేసుల రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వెంటనే అప్ లోడ్ చేయాలని ఆయన సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ సార్లు గర్భం దాల్చే సందర్భాలు ఉన్నాయని, వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 108 వాహనంలో ప్రసవాలు జరగడం కాదని, ముందస్తు చర్యల్లో భాగంగా గర్భిణీ, బిడ్డ ప్రాణాలకు హాని లేకుండా ఆసుపత్రుల్లో చేర్చాలని ఆయన చెప్పారు. బాలల నమోదు కార్యక్రమం శత శాతం జరగాలని ఆయన ఆదేశించారు. ప్రసవానికి ముందు, తరువాత వైద్య పరీక్షలు సమయానుసారంగా జరగాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఫ్యామిలీ డాక్టరు విధానంలో ప్రతి రోజు కనీసం 14 వందల ఓ.పి జరగాలని ఆయన ఆదేశించారు. వాక్సినేషన్ శత శాతం సాధించాలని ఆయన పేర్కొన్నారు. సచివాలయం వారీగా చిన్నారుల వివరాలు ఉండాలని ఆయన అన్నారు. బయో మెట్రిక్ హాజరు ప్రతి ఒక్కరూ వేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో సరాసరి 90 శాతం హాజరు ఉండగా కొన్ని పి.హెచ్.సిలలో 70 నుండి 75 శాతం వరకు వస్తుందని, మెరుగు పరచాలని ఆయన ఆదేశించారు. అన్ని యాప్ లలో వివరాలు స్పష్టంగా, తప్పులు లేకుండా నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. పి.ఎం.జె.ఎస్.వై ఆర్థిక సహాయం బాలింతలకు త్వరితగతిన అందించాలని, ప్రసవం తరువాత ఇంటికి వెళ్ళే సమయంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతా, ఇతర వివరాలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎం.పి.డి.ఓలతో సమన్వయం చేయడం ద్వారా యాప్ లలో నమోదు కార్యక్రమం పక్కాగా జరుగగలదని, సంయుక్త సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ డాక్టరు షెడ్యూలు, బిపి, మధుమేహం, రక్త హీనత, చిన్నారుల నమోదు, వాక్సినేషన్ చిన్నారుల వివరాలు, గర్భిణీలు, హై రిస్క్ గర్భిణీలు, ప్రసవానికి ముందు, తరువాత బాలింత ల వివరాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.



ఫ్యామిలీ డాక్టరు విధానంలో గ్రామాల్లో పర్యటించి సచివాలయంలో జాబితాలను విధిగా పరీక్షించాలని ఆయన పేర్కొన్నారు.

మలేరియా, డెంగ్యూ కేసులు పెరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వైద్య అధికారులుగా కేవలం ఓ.పికి పరిమితం కారాదని, వైద్య శాఖకు క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో ప్రజల్లో ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సి.డి, ఎన్. సి.డి సర్వే పై దృష్టి సారించాలని ఆయన అన్నారు. తాడికొండ పి.హెచ్.సి పరిధిలో అన్ని అంశాల ప్రగతి బాగా తక్కువగా ఉందని, దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓలు డా.పార్వతి, డా. వెంకట రమణ, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా. టి. జగన్మోహన రావు, సీతంపేట సి.హెచ్.సి సూపరింటెండెంట్ డా. శ్రీనివాస రావు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్ ను కలిసిన యూ.కె. డిప్యూటీ బ్రిటీష్ హై కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి స్మార్ట్ సిటీస్ నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను యూ.కె. డిప్యూటీ బ్రిటిష్ హై కమీషనర్ గేరత్ విన్న ఓవెన్ (Gareth Wynn Owen), వారి బృందంతో జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో న్యూ డిప్యూటీ హై కమిషనర్ ఆంధ్రప్రదేశ్ వారి బృందం కలిసి స్మార్ట్ సిటీస్ పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీస్ పనులలో భాగంగా నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బ్రిటిష్ హై కమిషనర్ వారికి కమిషనర్ వివరించారు. నగరంలో పలు స్కూళ్ళు, పార్కులు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు, రోడ్లు, స్మార్ట్ స్ట్రీట్ల అభివృద్ధి తదితర అంశాలను కమిషనర్ వారికి వివరించారు. ప్రస్తుతం చేపడుతున్న పనులు దాదాపు 80శాతం పూర్తయ్యాయని ఇంకా పలు అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉందని కమిషనర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## మన్యం జిల్లా కలెక్టర్ మాన్యశ్రీ నిశాంత్ కుమార్ నీ మర్యాద పూర్వకంగా కలుసుకుని ప్రత్యేక ధన్యవాదములు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం అధినాయకులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గ శాసనసభ్యులు, ఇన్చార్జిలచే నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ప్రతీ నియోజకవర్గంలో గుర్తించిన సమస్యల తక్షణ పరిష్కారానికి ఒక్కో సచివాలయానికి 20 లక్షల రూపాయలు చొప్పున జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిన సంగతి అందరికీ తెలిసినదే, ఇదీలా ఉండగా వెనుకబడిన ఎస్సి, ఎస్టీ నియోజకవర్గాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి నిధులను 20 లక్షల నుంచి 40 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేసిన శు భ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం (ఎస్సి) ప్రజల తరుపున స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుదవారం నాడు జిల్లా కలెక్టర్ నిసాంత్ కుమర్ నీ కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందచేసి, శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలియచేశారు.మా లాంటి వెనుకబడిన ఎస్సి, ఎస్టీ నియోజకవర్గాలను మరింత అభివృద్ధి చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి నిధులు రెట్టింపు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ సేవలను ప్రశంసిస్తూ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ఆత్మ చైర్మన్ యాండ్రాపు తిరుపతిరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకరరావు, వైసీపీ సీనియర్ నాయకులు మువ్వల సత్యం నాయుడు, మజ్జి శేఖర్, అల్లం వెంకట్రావు, ఎస్ సందీప్ కుమార్, బి సింహాచలం ఇతర నాయకులు తదితరులు వెంట పాల్గొన్నారు.

## మధ్యాన్న భోజన కార్మికుల సమస్యలు ను పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఫిబ్రవరి 8వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తూ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి తులసి వైశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలని ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రతి పిల్లోడికి 20 రూపాయలు ఇవ్వాలని అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి వంట నిర్వహణ చేస్తున్నారని వంట నిర్వహణ ప్రదేశాల్లో కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన చెందారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు డి రమణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ చేయరాదని రాజకీయ జోక్యంతో మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపులు ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని అన్నారు జి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేసి యూనిఫామ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ఇందిరనూతన విద్యా విధానంలో భాగంగా స్కూల్స్ మూసివేసిన వారికి ఉపాధి కల్పించాలని అన్నారు క్రమంలో పద్మ పావని భవాని చిలకమ్మ లక్ష్మి ఉష తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి గ్రస్తులకు రూ. 48 లక్షల విలువైన పౌష్టికాహార కిట్లు పంపిణీ




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ క్రింద జిల్లాలో టీబీ వ్యాధి గ్రస్తులకు రూ. 48 లక్షల విలువైన పౌష్టికాహార కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా తెలిపారు. పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ క్రింద టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహార కిట్లు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. వైద్య ఆరోగ్యశాఖ, రెడ్ క్రాస్ అధికారులతో కలిసి హాజరయ్యి పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పీహెచ్సీ పరిధిలో 9 టీబీ యూనిట్లు ఉన్నాయన్నారు. టీబీ వ్యాధి కారణంగా చికిత్స పొందుతున్న వారందరికీ నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో జిల్లాలో వివిధ వ్యాపార సంస్థలైన రిలయన్స్, ఓఎన్జీసీ, అపోలో సీఎస్ ఆర్ నిధులతో పాటు సేవా సంస్థ రెడ్ క్రాస్ సహాయంతో నిధులను అనుసంధానం చేసి ఆరు నెలల కాలానికి సరిపడా పౌష్టిక ఆహారం కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తొలి దశలో భాగంగా మూడు నెలలకు గాను పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సుమారుగా 40 మందికి ఏడు వందల రూపాయల విలువైన పౌష్టికాహార కిట్లును ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. పాలు, చిరుధాన్యాలతో తయారుచేసిన పౌష్టికాహారాన్ని టీబీ వ్యాధి గ్రస్తులు మాత్రమే తినాలన్నారు. రోగ నిరోధక శక్తిని తిరిగి పొందెందుకు ఈ పౌష్టికాహారం ఉపయోగపడుతుందని, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సదుపాయాన్ని టీబీ పేషెంట్లు ఉపయోగించుకోవాలన్నారు. చాలామంది పేదరికం వల్ల మంచి పౌష్టికాహారం తీసుకోలేకపోతున్నారని రానున్న నెల రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,145 మందికి రూ.48 లక్షల విలువైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. అనంతరం సీహెచ్సీలో చికిత్స పొందుతున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవల వివరాలు, టాబ్లెట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం.శాంతి ప్రభ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డా.ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. పీబీ విష్ణువర్ధని, పిఠాపురం సీహెచ్సీ సూపరింటెండెంట్ డా.మోమినా, రెడ్ క్రాస్ సిబ్బంది ఇతర వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ అప్ డేట్ చేయడం అవసరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రతి ఒక్కరూ అప్ డేట్ కలిగిన ఆధార్ పొందుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఆధార్ అప్ డేట్ చేయడంపై గ్రామ, వార్డు సచివాలయ విభాగం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పని చేసి చిన్నారుల ఆధార్ ల నమోదు, అప్ డేట్ చేయాలని చెప్పారు. గ్రామాల వారీగా ఉన్న పెండింగ్ జాబితా అందించాలని ఆధార్ అధీకృత సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ను కోరారు. ఆధార్ అధీకృత సంస్థ (యు.ఐ.డి.ఏ.ఐ) ప్రాజెక్ట్ మేనేజర్ జి.గిరీష్ మాట్లాడుతూ ఆధార్ ను ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి విధిగా అప్ డేట్ చేయాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉండి, కొత్తగా ఆధార్ పొందుటకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి వెళ్ళాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 123 ఆధార్ కేంద్రాలు నడుస్తున్నాయని చెప్పారు. జన్మిస్తున్న శిశువులు, పాఠశాల, కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు, ఇంకా కొంత మంది ఆధార్ నమోదు, అప్ డేట్ చేయడం పెండింగ్ లో ఉందని చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల మంది నమోదు, ధృవీకరణ పత్రాలు అప్ డేట్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. ఆసుపత్రుల్లో శిశు జననాల నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఉన్న బ్యాంకు శాఖలలో కనీసం 10 శాతం శాఖలలో ఆధార్ కేంద్రాలు ఉండాలని ఆయన చెప్పారు. ఆధార్ లో మొబైల్ ఫోన్ నంబరు విధిగా అప్ డేట్ చేయాలని సూచించారు. ఆధార్ అప్ డేట్ సమయంలో నకిలీ ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారుల ధృవీకరణ వస్తున్న సందర్భాలు ఉన్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. నకిలీ పత్రాలతో ఆధార్ కార్డు మార్పు చేసి భూముల రిజిస్ట్రేషన్ వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని సూచించారు. దివ్యాంగులు, కుష్టు వ్యాధి గ్రస్తులు తదితర విభాగాలకు చెందిన వ్యక్తులకు కేవలం ముఖ గుర్తింపు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ వలన వన్ నేషన్ వన్ రేషన్ కార్డు, వెయ్యి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఉపకార వేతనాలు పొందడం సులభతరం అవుతుందని అన్నారు. ఆధార్ సంఖ్యను ప్రదర్శించారని, అవసరం మేరకు మాస్క్ డు ఆధార్ కార్డు మాత్రమే ప్రదర్శించాలని తెలిపారు. హై కోర్టు అనుమతి మేరకు మాత్రమే ఒక వ్యక్తి వివరాలు వెల్లడించాలని, ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇది 2022 అక్టోబర్ నుండి అమలులోకి వచ్చిందని ఆయన అన్నారు. ఆధార్ సంబంధిత సమస్యలపై roh.help@uidai.net.in ఇ మెయిల్ కు సమాచారం అందించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా అప్ డేటెడ్ ఆధార్ పొందుటకు అవగాహన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, గ్రామ, వార్డు సచివాలయ సమన్వయ అధికారి వాంగ్రంగి చిట్టిబాబు, డి.ఎస్.పి ఏ.సుభాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, పాలకొండ డివిజనల్ అభివృద్ధి అధికారి గోపాల కృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, ఇన్ ఛార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, ఇన్ ఛార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు ఇచ్చి ఉన్న వారికి తక్షణమే ఇల్లులు కట్టి ఇవ్వాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అనంతగిరి మండలము పెద్ద బిడ్డ పంచాయితీ చెరుకు మడత గ్రామములో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చైర్మన్ శ్రీమతి పాచిపెంట శాంత కుమారిలి మీడియా మిత్రులకు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి ఎక్కడ వేసిన గొంగాలి అక్కడే ఇచ్చిన హామీ నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది ఇల్లులు పట్టాలు నామమాత్రంగా ఇచ్చారు ఇల్లు లు కట్టి ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయారు ఈ గ్రామంలో వీధిలైట్లు. డ్రైనేజీ. మంచినీరు. సి.సి రోడ్డు అనేక రకమైనటువంటి మౌలిక సదుపాయాలు కూడా లేదు లివైసిపి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన హక్కులు చట్టాలు కాలరాస్తుందని బిజెపి పార్టీ వైసీపీ పార్టీ ప్రజా వ్యతిరేకద్వంద వైఖరి విధానాలను తిప్పి కొట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు బిజెపి పార్టీ వైసీపీ పార్టీ గిరిజనులకు అనేక రకాలుగా మోసగిస్తుందని ఈ సందర్భంగా శాంత కుమారి ఆవేదన వ్యక్తం చేశారు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు పాట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారు ఈ గ్రామానికి పర్యటించి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము రాబోయే 2024 సంవత్సరములో కాంగ్రెస్ పార్టీ యువ నేత శ్రీ రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అవుతారు గిరిజనులు హరిజనులకు అందరికీ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని గ్రామస్తులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు ,అనంతగిరి మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నందుల వరలక్ష్మి ,అరకు వేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు, నియోజకవర్గ ఆఫీస్ ఇంచార్జ్ జంపారంగి వెంకట్ బాబు పార్టీ నాయకులు కొన్నేపు బిమల, కొన్నేపు మాలతి, కొన్నేపు ఆసీనా, వంతల లక్ష్మణ్ కొన్నెప్పు తమన్న, కొన్నెప్పు విజయ్ కొన్నెపు పవన్ జర్నీ సన్యాసిరావు, బట్నాయక్ నాగేశ్వరరావు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ డబ్ల్యూ & ఏటి డబ్ల్యూ ల పై చర్యలు తీసుకోవాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గిరిజన విద్యార్థుల కు నాసిరకం భోజనాలు పెడుతున్న పార్వతీపురం గిరిజన బాలుర కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్(హెచ్ డబ్ల్యూ ఓ ) పై చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం, ఉత్తరాంధ్ర ప్రధానకార్యదర్శి పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయి బాబు డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం వసతిగృహాల్లో పర్యవేక్షణ చేసి విద్యార్థుల బాగోగులు చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ ట్రైబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఎ టి డబ్ల్యూ ) ఇద్దరిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నం. అలాగే కళాశాల వసతిగృహంలో మరుగుదొడ్లు వినియోగానికి ఉపయోగ పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నం. విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు సరిపడినన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నం.అలాగే గుమ్మ లక్ష్మీ పురం మండలం దుడ్డుఖల్లు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సంఘటన కు సంబంధించి బాధ్యులపై శాఖా పరంగా, చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నం. ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్ లు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోజూ గోధుమ గడ్డి రసం తాగితే.. ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



గోధుమ గడ్డి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గోధుమ గడ్డిలో విటమిన్-ఎ, బీ కాంప్లెక్స్, సీ, ఈ, కే విటమిన్లతో పాటు కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫైటోన్యూట్రియెంట్స్, 17 అమైనో యాసిడ్స్, క్లోరోఫిల్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. గోధుమ గడ్డిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. రోజూ గోధుమ గడ్డి రసం తాగితే.. అనేక ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది..

గోధుమ గడ్డి రసం మన శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. 2015లో జరిగిన పరిశోధన ప్రకారం, గోధుమ గడ్డిలోని పోషకాలు.. శరీరంలోని మలినాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తాయి. గోధుమ గడ్డిలోని క్లోరోఫిల్ శరీరంలోని విష పదార్థా లను తొలిగించడంలో సహాయ పడుతుంది. ఆరోగ్యకరమైన కాలే య పనితీరుకు తోడ్పడుతుంది. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..** గోధుమ గడ్డిలో ఎంజైమ్‌లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి, పోషకాలను గ్రహించడానికి ఇవి సహాయపడతాయి. 2011లో జరిగిన పరిశోధన ప్రకారం, గోధుమ గడ్డి జీర్ణక్రియను మెరుగుపరిస్తుంది. గోధుమ గడ్డిలోని డిటాక్స్ ప్రభావాలు పేగులను శుభ్రపరుస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. వీట్‌గ్రాస్ మలబద్ధకం, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి జీర్ణ సమస్యలను పరిష్కరిస్తుంది.

**బరువు తగ్గుతారు..** గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి, కొవ్వు కూడా ఉండదు. ఇది తాగిన తర్వాత కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ ఉంటుంది. వీట్ గ్రాస్ జ్యూస్ చక్కెర, కొవ్వు అధికంగా ఉండే.. ఆహారాల పట్ల కోరికను తగ్గించడంలో సహాయపడుతుంది.


**ప్లేట్‌లెట్స్ పెరుగుతాయ్..** యూనివర్సల్ ఫార్మసీ అండ్ లైఫ్ సైన్సెస్‌కు చెందిన నిపుణులు గతంలో చేసిన ఓ అధ్యయనంలో గోధుమ గడ్డి కారణంగా ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరిగినట్లు తేలింది. దీనివల్ల ఎర్ర రక్తకణాలు, హీమోగ్లోబిన్, తెల్ల రక్త కణాల సంఖ్య కూడా పెరిగిందట. గోధుమ గడ్డిలో ఉండే క్లోరోఫిల్ హిమోగ్లోబిన్ నిర్మాణాన్ని పోలి ఉండి, అచ్చం దానిలానే పనిచేస్తుందట. ముఖ్యంగా కీమోథెరపీ సమయంలో గోధుమ గడ్డి రసం తీసుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

**క్యాన్సర్‌కు చెక్..** గోధుమ గడ్డి రసం క్యాన్సర్ కణాలను సైతం నాశనం చేస్తుంది. టెస్ట్-ట్యూబ్ అధ్యయనాలు గోధుమ గడ్డి క్యాన్సర్ కణాలను చంపడానికి, క్యాన్సర్ అభివృద్ధిని తగ్గించడంలో సహాయపడుతుందని నిరూపించాయి. అలాగే, ఒక మానవ అధ్యయనంలో ఇది కీమోథెరపీ దుష్ప్రభావాలను తగ్గిస్తుందని తేలింది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** గోధుమ గడ్డి రసం.. కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. 2010 అధ్యయనం ప్రకారం, ఇది రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్‌లో ఉంచి.. గుండె జబ్బులు ముప్పును తగ్గిస్తుంది.

**అర్థరైటిస్ పేషెంట్స్‌కు మంచిది..** గోధుమ గడ్డిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది అర్థరైటిస్ కారణంగా వచ్చే బోన్ స్టిఫ్‌నెస్, నొప్పి, వాపు వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. గోధుమ గడ్డిలో ఉండే క్లోరోఫిల్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుందని టెస్ట్-ట్యూబ్ అధ్యయనాలు స్పష్టం చేశాయి.

# తలనొప్పికి ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా..?



తలనొప్పి.. ఇది అందర్నీ వేధించే సమస్య. మనకు తలనొప్పి రాగానే.. వెంటనే మెడిసిన్ బాక్స్‌లో నుంచి ట్యాబ్లెట్ తీసుకుని వేసేసుకుంటాం. అసలు తలనొప్పి ఎందుకొస్తుంది, తలనొప్పికి కారణంగా ఏమిటి అని అలోచించం. ఎప్పుడు తలనొప్పి వచ్చినా మనకు మందులే ఫస్ట్ ఆప్షన్. తలనొప్పికి మాత్రలు వేసుకోవడం.. శాశ్వత నివారణ కాదని ప్రముఖ ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ అపర్ణ అన్నారు. శిరోభారంగా ఉంటే.. మందులతో తాత్కాలిక ఉపశమనం పొందే బదులు, తలనొప్పికి కారణం తెలుసుకుని పర్మనెంట్ ట్రీట్మెంట్ తీసుకోవాలని డాక్టర్ అపర్ణ అన్నారు. మనకు ఒత్తిడి ఎక్కువైనా, అలసట కారణంగా, దూర ప్రయణాలు చేస్తున్నా తలనొప్పి వస్తుంది. చెడు ఆహార అలవాట్లు, బిజీ లైఫ్‌స్టైల్, మానసిక ఆందోళన నొప్పి రావడానికి కొన్ని కారణాలు. మైగ్రేన్ తల నొప్పి, టెన్షన్ తల నొప్పి, సైనస్ తల నొప్పి, క్లస్టర్ తల నొప్పి, అలెర్జీ తల నొప్పి.. ఇలా మొత్తం 200 రకాలకు పైగా తల నొప్పులు ఉన్నాయి. ఎసిడిటీ, స్టఫ్ష్ సైనస్, నిద్ర లేమి, ఒత్తిడి, అజీర్ణం, గ్యాస్ట్రిక్, మలబద్ధకం కారణంగానూ తలనొప్పి వచ్చే అవకాశం ఉందని అన్నారు.

**తలనొప్పి:** ఎసిడిటీ, గ్యాస్ వల్ల తలనొప్పి వస్తే.. ఎసిడిటీ, గ్యాస్ కారణంగా తలనొప్పి ఉంటే.. 5 గ్రాముల సోంపు గింజలు, 10 గ్రాముల జీలకర్ర, 5 గ్రాముల ధనియాలు.. నీటిలో వేసి మరిగించి రోజుకు రెండు సార్లు తీసుకోవాలని సూచించారు.

**ఒత్తిడి, నిద్రలేమి వల్ల అయితే..** నిద్రలేమి, ఒత్తిడి, ఆందోళన వల్ల చాలా మంది తలనొప్పితో బాధపడుతుంటారని డాక్టర్ అపర్ణ అన్నారు. మీకూ ఈ సమస్య ఉంటే.. నువ్వుల నూనెను డబుల్ బాలిలర్ మెథడ్‌లో వేడి చేయండి. గోరువెచ్చని నూనెతో తలకు, శరీరానికి మర్దన చేసి కొద్దిసేపటి తర్వాత తలస్నానం చేయండి. ఇలా చేస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందుతారు.

లావెండర్ నూనె దిగులు, ఒత్తిడి, ఆందోళన తగ్గిస్తుంది. మీరు ఎసెన్షియల్ ఆయిల్‌ను నేరుగా మీ చర్మానికి అప్లై చేయకూడదు. ఎసెన్షియల్ ఆయిల్‌ను ప్రతిరోజూ ఉపయోగించే ఏదైనా నూనెతో కలిపి.. చర్మంపై అప్లై చెయ్యాలి. ఈ నూనెను మసాజ్ చేయడానికి వాడొచ్చు. టిష్యూ, కర్చీఫ్‌పై కొన్ని చుక్కల ఎసెన్షియల్ నూనె వేసుకుని వాసన కూడా చూడొచ్చు.

**సైనస్ కారణంగా తలనొప్పి వస్తే..** బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల.. శ్వసకోస వాపు కారణంగా సైనసైటిస్ వస్తుంది. దీని కారణంగా రెండు ముక్కులు బిగుసుకొని పోతాయి, తలంతా బరువుగా, ముఖమంతా ఉబ్బరంగా ఉంటుంది. కనుబొమ్మలు జివ్వుమని లాగుతుంటాయి, విపరీతమైన తలనొప్పి ఉంటుంది. సైనస్ తలనొప్పి ఉన్నవారు రోజూ ఆవిరి పట్టాలని డాక్టర్ అపర్ణ సూచించారు. నాస్య/నేతి క్రియ చేయడం ద్వారా కూడా ఈ సమస్య దూరం అవుతుందని అన్నారు.

సైనస్‌తో బాధపడేవారికి నీలగిరి తైలం ఔషదంలా పనిచేస్తుంది. ఈ నూనెతో నుదుటిపై, కణతలుకు సున్నితంగా మర్దన చేసుకుంటే.. తలనొప్పి వెంటనే తగ్గుతుంది. నీలగిరి తైలంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.

**మైగ్రేన్ తలనొప్పి..** మైగ్రేన్ బాధ వర్ణనాతీతం. తలపైన సుత్తితో కొట్టినట్లు.. విపరీతమైన నొప్పి బాధపెడుతుంది. తలలో నరాలు చిట్లిపోతున్నంతగా నొప్పి వేధిస్తుంటుంది. నరాల సంకేతాలు, న్యూరోట్రాన్స్మిటర్లు, మెదడులోని రక్త నాళాలు. హార్మోన్ల, భావోద్వేగాలు, శారీరక, పోషక, పర్యావరణ, ఔషధ కారకాలు మైగ్రేన్‌కు కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. లావెండర్ నూనె మైగ్రేన్ తలనొప్పితో పోరాడటానికి ఉపయోగించవచ్చు. లావెండర్ నూనెను నేరుగా మీ చర్మానికి అప్లై చేయకూడదు. ఎసెన్షియల్ ఆయిల్‌ను ప్రతిరోజూ ఉపయోగించే ఏదైనా నూనెతో కలిపి.. చర్మంపై అప్లై చెయ్యాలి. ఈ నూనెను మసాజ్ చేయడానికి వాడొచ్చు.

**దీర్ఘకాలికంగా తలనొప్పి వేధిస్తుంటే..** దీర్ఘకాలిక తలనొప్పి వేధిస్తుంటే.. ఆయుర్వేదంలోని కొన్ని నివారణలు పాటిస్తే.. 3-4 నెలల్లో తగ్గిపోతుందని డాక్టర్ అపర్ణ అన్నారు.

యోగా చేయండి. సమయానికి నిద్రపోండి. రోజూ 2-3 లీటర్ల నీరు త్రాగాలి. పులియబెట్టిన, మసాలా అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. టీ/కాఫీలకు దూరంగా ఉండండి.

**ఈ టిప్స్ ఫాలో అవ్వండి..** ఒక గ్లాసు వేడి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుకుని తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గోరువెచ్చని పాలు తాగితే.. తలనొప్పి తగ్గుతుంది. మీ ఇంట్లో గంధం పొడర్ ఉంటే. పేస్టులా చేసుకుని తలకు రాసుకోండి.అల్లాన్ని నమిలినా తలనొప్పి తగ్గుతుంది. తలనొప్పి ఎక్కువగా ఉంటే.. వెలుగు తక్కువగా ఉండే ప్రాంతంలో రెస్ట్ తీసుకోండి.

# జంక్ ఫుడ్ మరియు స్మోకింగ్ గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందా?



ప్రస్తుత కాలంలో చిన్న, పెద్దా ఇలా అన్ని వయసుల వారిలోనూ జంక్ ఫుడ్ మోజు కనిపిస్తోంది. జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. ఇదే కాకుండా, పెద్ద సంఖ్యలో ప్రజలు ధూమపానం చేయడం మనం మన చుట్టు పక్కల చూస్తూ ఉంటాం. ధూమపానం ఆరోగ్యానికి కూడా చాలా ప్రమాదకరం. అలాగే అధిక కొవ్వు, అధిక ఉప్పు, అధిక చక్కెర లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం నేరుగా ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తుంది. ఈ ఫలకం మీ శరీరం అంతటా రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది మరియు పరిమితం చేస్తుంది, ఫలితంగా గుండె జబ్బులు, గుండెపోటు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ.

ప్రస్తుతం గుండె జబ్బుల కేసులు వేగంగా పెరుగుతుండటంతో యువత కూడా వీటి బారిన పడుతున్నారు. జంక్ ఫుడ్ మరియు ధూమపానం గుండెపోటుకు కారణమవుతుందా? ఈ ప్రశ్న మీ మదిలో కూడా మెదులుతున్నట్లయితే, నిపుణుల నుండి దాని గురించి మరింత సమాచారంతో వాస్తవాన్ని తెలుసుకుందాం..

న్యూ ఢిల్లీలోని అపోలో హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనితా అరోరా అభిప్రాయం ప్రకారం, ఈ మధ్యకాలంలో జంక్ ఫుడ్స్ తినేవారి సంఖ్య బాగా పెరిగింది. జంక్ ఫుడ్‌లో కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్స్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది, ఇవి గుండెకు ప్రమాదకరం. ధూమపానం గురించి మాట్లాడుతూ, ఇది గుండె మరియు ఊపిరితిత్తులకు ప్రాణాంతకం. ధూమపానం హృదయ ధమనుల గోడను దెబ్బతీస్తుంది, ఇది గుండెకు రక్త సరఫరాను నిలిపివేస్తుంది మరియు రక్తం గడ్డకట్టడానికి దారితీస్తుంది. ఇది గుండెపోటుకు కారణం కావచ్చు. సాధారణ భాషలో, జంక్ ఫుడ్ మరియు ధూమపానం రెండూ గుండె ఆరోగ్యానికి ప్రమాదకరమని చెప్పవచ్చు.

గుండె జబ్బులకు అతి పెద్ద కారణం నేటి కాలంలో గుండె జబ్బుల రోగులు వేగంగా పెరుగుతున్నారని డాక్టర్ వనితా అరోరా చెప్పారు. షాకింగ్ విషయం ఏంటంటే.. యువత కూడా దీని బారిన పడుతున్నారు. అధిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం, అధిక లిపిడ్‌లు, కుటుంబ చరిత్ర, ఊబకాయం, పడక ఆహారపు అలవాట్లు మరియు అతి తక్కువ శారీరక శ్రమతో కూడిన జీవనశైలి గుండె జబ్బులకు ప్రధాన కారణంగా మారుతోంది. ఇది కాకుండా, ధూమపానం, కాలుష్యం వంటి అనేక ఇతర అంశాలు కూడా గుండె జబ్బులకు కారణమవుతాయి.

గుండె జబ్బులకు ఫాస్ట్ ఫుడ్స్ కారణమా: ఫాస్ట్ ఫుడ్ అనుకూలమైన, చవకైన భోజన ఎంపికగా అనిపించవచ్చు, అయితే ఇది తరచుగా అదనపు కేలరీలు, కొవ్వు, ఉప్పు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు మరియు కొలెస్ట్రాల్‌లను కలిగి ఉంటుంది. ఫాస్ట్‌ఫుడ్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలను నిర్ణయించడంలో ఆసక్తి పెరిగింది. ఫాస్ట్ ఫుడ్ వల్ల గుండె జబ్బులు వస్తాయని శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు నిర్ద్వంద్వంగా చెప్పలేకపోతున్నారు. అయితే, జనాభా అధ్యయనాలు ఫాస్ట్ ఫుడ్ వినియోగానికి మరియు గుండె జబ్బుల కారణంగా అభివృద్ధి చెందే లేదా చనిపోయే ప్రమాదానికి మధ్య సంబంధాన్ని గుర్తించాయి.

మీరు తినే ఆహారం ఆరోగ్యకరమైనదిగా ఉండాలి మీరు ఎంత తరచుగా ఫాస్ట్ ఫుడ్ తింటారు? వాటిలో మీరు ఎంచుకునే ఆహారాలు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఎందుకంటే అది మీ ఆరోగ్యంపై చూపే ప్రభావంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మీరు ఫాస్ట్ ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు, వేయించిన లేదా రొట్టెలకు బదులుగా కాల్చిన చికెన్ (రోస్ట్ లేదా గ్రిల్డ్ చికెన్) వంటి ఆరోగ్యకరమైన ఎంపికల కోసం మెనుని చెక్ చేయండి. సలాడ్‌ను ఆర్డర్ చేయండి, కానీ బేకన్ బిట్స్, చీజ్ మరియు సాధారణ సలాడ్ డ్రెస్సింగ్ వంటి వాటికి దూరంగా ఉండండి. తినే పరిమాణం అందుబాటులో ఉన్న అతి చిన్న సర్వింగ్ పరిమాణాన్ని ఎంచుకోండి మరియు అది పెద్దదిగా కనిపిస్తే, వెంటనే భాగాన్ని సగానికి విభజించండి. అనేక రెస్టారెంట్లు ఇప్పుడు పోషకాహార సమాచారాన్ని మెనుతో పాటు పొందుపరుస్తున్నాయి, ఇది మీకు ఆరోగ్యకరమైన ఎంపికలను ఎంచుకోవడంలో సహాయపడుతుంది.

గుండె జబ్బులు రాకుండా ఎలా నివారించాలి? డాక్టర్ వనిత ప్రకారం, మీరు గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే, మీరు మీ రక్తపోటు, చక్కెర స్థాయి మరియు బరువును నియంత్రించాలి. ప్రతి రోజూ మీరు తీసుకునే ఆహార పానీయాల నుండి, ప్రతిరోజూ వ్యాయామం చేయడం మరియు ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి. అలాగే మీరు ఆరోగ్యకరమైన నేనెతో తక్కువ నూనెతో ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినాలి, కొలెస్ట్రాల్ మరియు కార్బోహైడ్రేట్లను సాధ్యమైనంత తగ్గించవచ్చు. ఆరోగ్యవంతులు కూడా రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవాలి మరియు గుండె సమస్యలతో బాధపడుతున్న వారు సమయానికి మందులు తీసుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలి.

# ప్రతి 15 రోజులకోసారి ఎందుకు ఫేషియల్ చేయించుకోవాలి



ప్రతి కొన్ని రోజులకొకసారి చర్మం లోతుగా శుభ్రపరచబడాలనడంలో సందేహం లేదు. దీనితో పాటు పోషకాహారం కూడా చాలా ముఖ్యం. ఫేషియల్ ఈ రెండు అవసరాలను చాలా చక్కగా తీరుస్తుంది. ఈ కారణంగానే మీరు ఏ స్కిన్ స్పెషలిస్ట్ వద్దకు వెళ్లినా ఫేషియల్ చేయించుకోమని ఖచ్చితంగా అడుగుతారు. సాధారణంగా మహిళలు నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి చేస్తారు. అయితే నెలకు రెండుసార్లు అంటే 15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేసుకుంటే చర్మానికి మేలు జరుగుతుందని మీకు తెలుసా? దీని గురించి డెర్మటాలజిస్ట్ ఏమంటున్నారో ఈ కథనంలో తెలుసుకుందాం..

15 రోజులకొకసారి ఫేషియల్ ఎందుకు చేసుకోవాలి? 15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేయించుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ఇది దుమ్ము, ధూళి, జిడ్డు నుండి చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది మరియు చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని అందవిహీనంగా మార్చే బ్లాక్ హెడ్స్ నుండి వైట్ హెడ్స్, మొటిమలతో ఏర్పడిన మచ్చలను తొలగిస్తుంది. ఇలా చర్మానికి హాని కలిగించే వ్యర్థాలను నెలకు రెండుసార్లు తొలగిస్తే, చర్మం మరింత ఆరోగ్యంగా మరియు మెరుస్తూ ఉంటుంది.

ఫేషియల్ గురించి నిపుణులు ఏమంటున్నారు? డెర్మటాలజిస్ట్ రష్మీ శెట్టి మాట్లాడుతూ.. నెలకు ఎన్నిసార్లు ఫేషియల్ చేయించుకోవాలనే విషయంలో ఎలాంటి రూల్ లేదు. మీకు పొడి చర్మం ఉన్నట్లయితే, నెలకు రెండుసార్లు ఫేషియల్ చేయించుకోవడం వల్ల మీ చర్మాన్ని తేమగా మరియు మీ ముఖం అందంగా, కాంతివంతంగా ఉంచుతుందని ఆమె చెబుతున్నారు. పొడి చర్మం ఉన్న వ్యక్తులు మూసుకుపోయిన చర్మ రంధ్రాలు లేదా వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ కలిగి ఉంటారు. అందుకోసం 15 రోజులకు ఒకసారి చర్మాన్ని శుభ్రం చేసుకోవచ్చని వైద్యులు తెలిపారు. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు ఫేషియల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి, అలాంటి చర్మం త్వరగా చికాకు పడుతుంది, దీని వల్ల సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ రష్మీ సూచిస్తున్నారు.

ఫేషియల్ ఎలా పనిచేస్తుంది ఫేషియల్ అనేది స్కిన్ కేర్ ట్రీట్‌మెంట్, ఇది ఒక గంట నుండి గంటన్నరలోపు ప్రయోజనాలను పెంచడానికి ఉత్పత్తులు మరియు పద్ధతుల కలయికను ఉపయోగించాలి. ఇందులో ఎక్స్‌ఫోలియేషన్ ద్వారా డెడ్ స్కిన్ మరియు మలినాలను తొలగిస్తారు. దీనితో పాటు, సాఫ్ట్ గా ఉండే ఫేస్ ప్యాక్ లు మరియు క్రీములు చర్మానికి ఓదార్పు మరియు హైడ్రేషన్ ఇవ్వబడుతుంది. అలాగే, చేతితో సున్నితంగా మసాజ్ చేయడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి మరియు ముఖం యొక్క ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

ఫేషియల్ ఎలా చేసుకోవాలి?

స్టెప్ # 1: ముఖం క్లెన్సర్‌తో శుభ్రం చేయబడుతుంది.

స్టెప్ # 2: చర్మం స్క్రబ్ ఉపయోగించి ఎక్స్‌ఫోలియేట్ చేయబడుతుంది.

స్టెప్ # 3: చర్మంలో వ్యర్థాలను తొలగించడానికి ఒక ఫేస్ మాస్క్ ఉపయోగపడుతుంది. ఇది సుమారు 10 నుండి 15 నిమిషాలు ఉంచబడుతుంది.

స్టెప్ # 4: ఫేషియల్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్రీమ్‌లతో మసాజ్ చేస్తారు. ఈ సమయంలో, మసాజ్ పద్ధతులను ఉపయోగించి చర్మాన్ని సడలించడం మరియు ముఖాన్ని ఆకృతి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఇది సుమారు 20 నిమిషాల నుండి అరగంట వరకు జరుగుతుంది.

స్టెప్ # 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. ఇది దాదాపు 15 నుండి 20 నిమిషాల వరకు ఉంటుంది. స్టెప్ బ 6: ముఖాన్ని మళ్లీ శుభ్రం చేసుకున్న తర్వాత, ఫేస్ క్రీమ్ మరియు సన్‌స్క్రీన్ అప్లై చేయాలి.

ఇంట్లో ఫేషియల్ ఎలా చేయాలి.

స్టెప్ # 1: సున్నితమైన ఫేస్ వాష్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.

స్టెప్ # 2: ఇంట్లో తయారు చేసిన లేదా మార్కెట్‌లో కొనుగోలు చేసిన స్క్రబ్‌తో మీ ముఖాన్ని కనీసం 5 నిమిషాల పాటు స్క్రబ్ చేయండి.


స్టెప్ # 3: ముఖం మీద ఆవిరిని తీసుకోండి, దీని తర్వాత ఏవైనా ఉత్పత్తులు వర్తించబడతాయి, అవి బాగా గ్రహించబడతాయి.

స్టెప్ # 4: రిచ్ మాయిశ్చరైజర్‌తో మీ ముఖాన్ని 10 నిమిషాల పాటు మసాజ్ చేయండి. ఈ సమయంలో, స్ట్రోక్‌లను ఎలా ఉంచుకోవాలో మీరు ఇంటర్నెట్‌లో వీడియోల సహాయం తీసుకోవచ్చు.

స్టెప్ # 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఇంట్లో తయారుచేసిన లేదా మార్కెట్ నుండి తెచ్చిన ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి.

స్టెప్ # 6: గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసి, ఆపై క్రీమ్ రాయండి.

# పప్పులతో పనీర్.. ఇంట్లోనే తయారు చేయండిలా..



ఈ మధ్యకాలంలో చాలా మంది మిల్క్ ప్రొడక్ట్స్‌ని అవాయిడ్ చేస్తున్నారు. పాలు, పెరుగు, పనీర్ ఇలా వీటిని అవాయిడ్ చేస్తున్నారు. దీంతో మిల్క్ బదులు ఎన్నో ఆప్షన్స్ ఉన్నాయి. అందులో ఒకటి సోయా మిల్క్. ఇలా ప్రతిదానికి ఒక ఆల్టర్నేటివ్ ఐటెమ్ ఉంది. అందులో భాగంగానే.. పాలతో చేసే పనీర్ మీకు తెలుసు.. పప్పులతో కూడా చేయొచ్చొని తెలుసా..

**పనీర్ తయారీకి..** ఓ కప్పు మైసూర్ పప్పు అదే ఎర్ర కందిపప్పు తీసుకుని బాగా కడగండి. తర్వాత అందులో ఒకటిన్నర కప్పులు గోరువెచ్చని నీటిని నింపి అలానే ఉంచండి. 20 నిమిషాల తర్వాత ఈ పప్పుని మెత్తగా మిక్సీ పట్టండి. ఇది మెత్తగా కాటుకలా ఉండాలని గుర్తుపెట్టుకోండి. ఈ పనీర్ తయారీకి వాడే ఎర్ర కందిపప్పు కాస్తా బైండింగ్ గుణాలు ఉంటాయి. దీంతో పనీర్ చేయడం చాలా ఈజీ అవుతుంది.

**ఉడికించండి..** ఇప్పుడు నాన్‌స్టిక్ పాన్‌లో పప్పు మిశ్రమంతో పాటు ఒకటిన్నర కప్పుల నీరు పోసి మిక్స్ చేసి 7 నుంచి 8 నిమిషాల పాటు కలుపుతూ ఉడికించండి. మిశ్రమం మెత్తగా అయ్యే వరకూ ఇలా ఉడికిస్తూనే ఉండండి.

**గాజు కంటెయినర్‌లో..** తయారైన మిశ్రమాన్ని ఓ కంటెయినర్‌లో పోసి ఫ్లాట్‌గా చేయండి. ఇప్పుడు ఆ కంటెయినర్‌పై సరిగ్గా మూతపెట్టి 6 గంటల పాటు పక్కన పెట్టండి. ఈలోపు పప్పు మిశ్రమం సెట్ అవుతుంది.

**పనీర్ తయారయ్యాక..** 6 గంటల తర్వాత పనీర్ చక్కగా తయారవుతుంది. ఇప్పుడు ఈ పనీర్‌ని తీసి ముక్కలుగా కట్ చేసి స్టోర్ చేసుకోండి. దీనని మనం కూరల్లో, ఫ్రైస్, శాండ్‌విచ్‌లో వాడుకోవచ్చు. ఏంచక్కా దీనిని తినొచ్చు.

**పోషకాలు..** పప్పులతో తయారైన ఈ పనీర్ చాలా రుచిగా ఉంటుంది. చక్కగా ప్రోటీన్స్ ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం ఉండదు. దీంతో పాటు కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. అయితే, దీనిని పప్పులతో తయారు చేశాం కాబట్టి, ఎక్కువ రోజులు వాడొద్దని గుర్తుపెట్టుకోండి. వీలైనంత త్వరగా వాడితే చాలా మంచిది.

బయట కొనుక్కొచ్చే పదార్థాల కంటే ఇంట్లోనే ఇలా కొన్నింటిని తయారు చేయడం వల్ల ఆరోగ్యాన్ని మనం కాపాడుకున్నట్లు అవుతుంది. ఖర్చు తక్కువే అవుతుంది. మనం చేసుకున్నాం కాబట్టి శుభ్రత ఎలానూ ఉండనే ఉంటుంది. అందుకే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు, రావు. ఇలా తయారైన ఫుడ్స్‌ని ఎలా వాడాలో కూడా తెలుసుకోవాలి. కేవలం ఎర్ర కందిపప్పుతో మాత్రమే కాదు. అనేక పదార్థాలతోనూ వీటిని చక్కగా తయారు చేసుకోవచ్చు.

## ఐఐటి విద్యార్థులను అభినందించిన కార్పోరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఐఐటి మెయిన్స్ ఫలితాలలో అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విజయం సాధించారు. వారిని 79 వ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాసరావు బుధవారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికం చదువుకి ఉన్నత స్థానాలకు అడ్డు రాదని బాగా చదివి మరిన్ని ఐఐటి సీట్లు, నిట్ సీట్లు తెచ్చుకోవాలని సూచించారు. కళాశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మంగ, నాగేంద్ర, ప్రదీప్, సూర్య, శ్రీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న కాలేజ్ లలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీల యాజమాన్యం, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ. గౌతమీశాలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కాలేజీలలో విద్యార్థులను, అధ్యాపకులను పోలీసులలో ఒకరిని భాగస్వామ్యం చేస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అధ్యాపకులు, విద్యార్థుల యొక్క సమస్యలు, ఇబ్బందులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారితో స్నేహపూర్వకంగా ఉంటూ వారి యొక్క అనుమానాలను నివృత్తి చేసి, ఏమైనా సమస్యలు ఉంటే వారి తల్లిదండ్రులతో చర్చించాలని తెలియజేశారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి కలగకుండా చూడాలన్నారు. ప్రచార వాహనం ద్వారా జిల్లా వ్యాప్తంగా మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మాదకద్రవ్యాల వాడకం సైబర్ క్రైమ్స్ ట్రాఫిక్ నియమాలు తదితర చట్టాల్ని అతిక్రమించే వారిపై విధించే శిక్షలను విద్యార్థులకు తెలియజేసి అవగాహన కల్పిస్తామన్నారు.18 సంవత్సరాల లోపు విద్యార్థులు ద్విచక్ర వాహనాలను లైసెన్స్ లేకుండా నడపడం పై ప్రత్యేక దృష్టి సారించి వాటిని అరికడతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, అప్పల నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

## 15 మార్చి నుండి 15 జూలై 2023 వరకు చతుర్వేద సంస్కృత వేద్ పాఠశాల, హరిద్వార్‌లో ఇంటర్వ్యూ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**ఎక్కువ కులం/తక్కువ కులం అనే తేడా లేకుండా, ఆ భావన రాకుండా మన హిందూ సోదరులందరికి ఉచిత వేదం నేర్పించబడును. ఎవరైనా హిందూ సోదరుడు తన కొడుకు హరిద్వార్ గురుకులంలో బోధన పొందాలనుకుంటే, 15 మార్చి నుండి 15 జూలై 2023 వరకు ఆచార్య పాణిగ్రాహి చతుర్వేద సంస్కృత వేద్ పాఠశాల, హరిద్వార్‌లో ఇంటర్వ్యూ ఉంటుంది. అబ్బాయి క్లాస్-6 పాస్ అయి ఉండాలి. గురుకులంలో ఉండడం, తినడం అన్నీ ఉచితంగానే ఉంటాయి. నెలకు 8000 రూపాయల స్కాలర్‌షిప్ కూడా ఇవ్వబడుతుంది. నాలుగు వేదాలు, వ్యాకరణం, సాహిత్యం, ఇంగ్లీషు మొదలైన ఆధునిక విషయాలపై కూడా పిల్లలకి విద్యను అందించబడుతుంది మరియు వేదాల లో నిపుణుడిని తయారు చేస్తారు. ఆచార్య (M.A.) వరకు చదివేందుకు కూడా మార్గనిర్దేశం చేస్తారు. ఈ సందేశాన్ని మీ అన్ని హిందూ సమూహాలలో ఉంచండి మరియు మీ పిల్లల ధర్మం యొక్క అద్భుతమైన పాఠశాలను ప్రోత్సహించడానికి వీలైనంత వరకు ప్రతి హిందువుని చేరుకోవడానికి ప్రయత్నించండి. వెంటనే సంప్రదించండి!

## విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విమానాశ్రయ పర్యావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, పోర్టు, జివిఎంసి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో ప్రధానంగా ఎయిర్ పోర్ట్ లో పరివాహక ప్రాంతంలో వర్షం వల్ల నిల్వ అయిన నీటిని బయటకు పంపించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. ఐఎన్ఎస్ డేగా లో ఉన్నంటు వంటి కాలువలను అవసరమైన చోట్ల మరమత్తులు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కొండగెడ్డ మరియు మేఘాద్రి గెడ్డ లోకి వర్షం నీరు పంపుటకు కొండగెడ్డ వాగుని డీసెల్టింగ్ చేయటకు ప్రతిపాదనలు సిద్ధం చేయమన్నారు. ఈ నెల 10వ తేదిన ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యక్ష తనిఖీ చేసి అవసరమైన నివేదిక సమర్పించాలన్నారు. జ్ఞానాపురంలో ఉన్న ఎర్నిమాంబ దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలిగించి ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జివియంసి అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జివియంసి కమీషనర్ పి. రాజా బాబు, విమానాశ్రయ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, పోర్ట్ ట్రస్ట్ ఎజిఎం, ఐఎన్ఎస్ డేగ అధికారి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జివిఎంసి ,ఇరిగేషన్ మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోటపాడు లోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని జెడ్పీటీసీ అనురాధ పరిశీలన

**కోటపాడు, (విశాఖ సమాచారమ్):** కోటపాడు లోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని జెడ్పీటీసీ అనురాధ పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో సామాన్యులకు మెరుగైన సేవలను అందించేందుకు 100 పడకలను ఏర్పాటు చేయనుండటంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని బాలింతలను, వైద్య సేవలు పొందుతున్న రోగిగ్రాస్తులను ఆత్మీయంగా పలకరించి బాగోగుల అడిగి తెలసుకున్నారు.

# ఆమె గానం... సుమధురం!- శ్రద్ధాంజలి!

70వ శకం తొలిరోజుల్లో రేడియో సిలోన్ వారి బినాకా గీతమాలా కార్యక్రమంలో 'బోల్ రే పపీ హరా.. పపి హరా' అనే 'గుడ్డి' సినిమా పాట 16 వారాలు క్రమం తప్పకుండా వినిపించింది. ఆ పాటను వింటూ సంగీతప్రియులు మైమరచిపోయి రసాస్వాదనలో మునిగిపోయారు. ఆ పాటను ఆలపించింది వాణిజయరాం. అది 'గుడ్డి' సినిమాలో ఆమె పాడిన మొదటిపాట. అలా మొదటి పాటతోనే హిందీ చిత్రసీమలో వాణిజయరాం పేరు మారుమోగి పోయింది. సంప్రదాయ కర్నాటక, హిందుస్తానీ సంగీతంలో నిష్ణాతురాలైన వాణిజయరాం పాటలు విలక్షణంగా ఉండేవి. క్రమంగా నౌషాద్, మదన్ మోహన్, జయదేవ్, చిత్రగుప్త, ఓ.పి. నయ్యర్, ఆర్.డి.బర్మన్, కల్యాణ్ జీ ఆనంద్ జీ, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ వంటి సంగీత దర్శకులు వాణిజయరాంకి మంచి అవకాశాలు ఇవ్వటం మొదలైంది. చలనచిత్రరంగం ఆమెను 'భారతీయ నైటింగేల్' అని పిలవసాగింది. అప్పటికే వేళ్లూనుకొని వున్న కొందరికి ఆమె ఎదుగుదల రుచించలేదు. సహజంగానే రాజకీయం నడిపారు. సున్నిత మనస్కురాలైన వాణిజయరాంకి మనస్తాపం కలిగింది. వెంటనే మద్రాసుకి మకాం మార్చింది. అలా తెలుగు సినిమాల్లో ఆమె పాడిన పాటలు వినే భాగ్యానికి శ్రోతలు నోచుకున్నారు. అంతేకాదు, తెలుగు సినిమాలే ఆమెకు రెండు జాతీయ ఉత్తమ గాయని పురస్కారాలు తెచ్చిపెట్టాయి. ఈరోజు మరణించిన వాణి జయరాం గారి గురించి కొన్ని విశేషాలు పాఠకుల కోసం...

**సంగీత నేపథ్యం...**

తమిళనాడులోని వెల్లూరులో 1945 నవంబర్ 30న వాణిజయరాం సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టింది. ఆమె అసలు పేరు కలైవాణి. ఆరుగురు అక్కచెల్లెళ్ల సంతతిలో వాణిజయరాం ఐదవ సంతానం. తల్లి పద్మావతి ప్రముఖ వీణా విద్వాంసులు రంగరామానుజ అయ్యంగార్ శిష్యురాలు. కుటుంబ సభ్యులందరికీ సంగీతమంటే ప్రాణం. తన అక్క కడలూర్ శ్రీనివాస అయ్యంగార్ వద్ద సంగీత శిక్షణ పొందుతూ వుంటే వాణి కూడా ఆమెతోబాటు కీర్తనలు పాడుతుండేది. కుటుంబం మద్రాసుకు మకాం మార్చిన తరువాత కడలూర్ శ్రీనివాస అయ్యంగార్, టి.ఆర్.బాలసుబ్రమణియన్, ఆర్.ఎస్.మణిల శిష్యరికంలో కఠినమైన కర్నాటక సంగీతాన్ని ఆపోసన పట్టింది. ముత్తుస్వామి దీక్షితార్ కీర్తనలు వాణి బాగా పాడేది. తన ఎనిమిదవ ఏటనే వాణిజయరాం సంగీత కచేరి నిర్వహించింది. చిన్నతనం నుంచీ హిందీ పాటలు రేడియో సిలోన్‌లో వినటం వాణికి అలవాటు. నేపథ్యగాయనిగా ప్రయత్నం చేస్తానంటే తల్లి ఒప్పుకోలేదు. పెళ్లయ్యేదాకా ఆ ప్రయత్నం మానుకోమంది. మద్రాస్ క్వీన్స్ మేరీ కాలేజిలో పట్టా పుచ్చుకున్న తరువాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తొలుత మద్రాసు, తరువాత హైదరాబాదులో ఉద్యోగం చేసింది. 1960లో జయరాంతో వివాహానంతరం వాణి మకాం బొంబాయికి మారింది. వ్యాపార ప్రకటనలకు 'జింగిల్స్' పాడుతూ వాణిజయరాం బిజీగా ఉంటూనే ఉస్తాద్ అబ్దుల్ రెహమాన్ ఖాన్ వద్ద హిందుస్తానీ సంప్రదాయ సంగీతంలో శిక్షణ పొందింది. ఈ శిక్షణ ఎంత కఠినమైందంటే రోజుకి 18 గంటలు 'తుమ్రి భజన్'లో మెళకువలు 'గజల్' ప్రక్రియలో సాంకేతికత నేర్చుకోవటానికే సరిపోయేది. ఈ శిక్షణా కాలంలోనే వాణిజయరాం తన మొట్టమొదటి హిందుస్తానీ క్లాసికల్ కచేరిని మార్చి 1, 1969న బొంబాయిలో ఏర్పాటుచేసి సభికుల్ని అలరించి విద్వాంసుల్ని ఆకట్టుకుంది. అప్పుడే ప్రముఖ సంగీత దర్శకుడు వసంత దేశాయిని కలవటం తటస్థించింది. వినూత్నమైన ఆమె కంఠస్వరానికి ముగ్ధుడైన వసంత దేశాయి వాణిజయరాంతో తొలుత కుమారగంధర్వతో ఒక మరాఠీ యుగళగీతాన్ని పాడించారు. ఆ వెంటనే హృషికేష్ ముఖర్జీ దర్శకత్వం వహించిన 'గుడ్డి' (1971) సినిమాలో మూడు పాటలు పాడించారు. వసంతదేశాయ్ మేఘమల్హర్ రాగంలో స్వరపరచిన 'బోల్ రే పపీ హరా, పపి హరా'ను తన తొలి హిందీ పాటగా వాణిజయరాం 22 డిసెంబరు 1970న పాడింది. ఆ పాటకు ఐదు అవార్డులే కాక, ప్రతిష్టాత్మక 'తాన్సేన్ సమ్మాన్' అవార్డు కూడా వచ్చింది. తరువాత వాణి ఎన్నో మరాఠీ పాటలు పాడింది. పండిట్ కుమార గంధర్వతో కలిసి యుగళగీతాలు పాడింది. వసంత దేశాయితో మహారాష్ట్ర మొత్తం పర్యటించి గొప్ప మరాఠీ పాటల రుచులను ప్రజలకు చేరువ చేసింది. పాఠశాల విద్యార్థులకు మరాఠీ సంగీతంలో శిక్షణ ఇచ్చింది. నిద్రలేవగానే ఆమె నమస్కరించేది దేవుడి పటంతోబాటు మొదటి గురువు వసంత దేశాయి ఫొటోకే. అంతేకాదు అతని ఫొటోకి నిత్యం పూజ కూడా చేస్తుంది. 'గుడ్డి' విజయంతో వాణిజయరాం ముఖ్య సంగీత దర్శకులకే కాకుండా మరాఠీ, గుజరాతి, మార్వాడి, భోజపురి భాషా చిత్రాలకూ పాటలు పాడింది. రఫీ, మన్నాడే, మహేంద్ర కపూర్, ముఖేష్, కిషోర్ కుమార్‌ల సరసన ఎన్నో యుగళ గీతాలకు ప్రాణం పోసింది. నౌషాద్, చిత్రగుప్త, మదన్ మోహన్, ఓ.పి.నయ్యర్, ఆర్.డి.బర్మన్, కళ్యాన్ జి ఆనంద్ జి, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ వంటి హేమాహేమీలైన సంగీత దర్శకుల చిత్రాలకు అనేక హిందీ పాటలు ఆలపించింది. తరువాత ఆమె మకాం మద్రాసుకు మార్చింది.

**దక్షిణ భారత గాన సరస్వతిగా..**

వాణిజయరాం మద్రాసుకు తరలి రావటం దక్షిణ భారత చిత్రసీమకు మేలే జరిగింది. మాతృభాష కాకపోయినా పాడిన అన్ని భాషల్లో మాటల స్వచ్ఛతతోబాటు నేటివిటీని జోడించి పాడటంచేత ఆమె కంఠాన్ని తమ స్వంత ఆడపడుచు స్వరంగానే అందరూ భావించి ఆదరించారు. మద్రాసు వచ్చిన కొత్తలో వాణిజయరాం చేత ఎస్.ఎం.సుబ్బయ్య నాయుడు 'తాయ్యుం సెయ్యుం' అనే చిత్రానికి పాడించారు. అనివార్యకారణాల వలన ఆ చిత్రం విడుదలకు నోచుకోలేదు. తరువాత శంకర్-గణేష్ 'వీట్టుక్కు వందా మరుమగ్గ' (1973) చిత్రంలో సౌందర్ రాజన్‌తో కలిసి 'ఓరిడం వున్నిడం' అనే యుగళ గీతాన్ని పాడించటంతో తమిళంలో వాణిజయరాం బిజీ అయ్యారు. తరువాత శంకర్-గణేష్ సంగీత దర్శకత్వంలో చాలా సినిమాలకు పాటలు పాడారు. ఎం.ఎస్.విశ్వనాథన్-బాలచందర్ జంట కలిసి పనిచేసిన అనేక తమిళ సినిమాలకు వాణిజయరాం అద్భుతమైన పాటలు పాడారు. వారి సంగీతసాంగత్యం చాలాకాలం కొనసాగింది. 'అపూర్వ రాగంగళ్' సినిమాతో వాణిజయరాం చాలా బిజీ అయ్యారు. కున్నక్కుడి వైద్యనాదన్, వి.కుమార్, జి.కె. వెంకటేష్, విజ్ఞాయ భాస్కర్, కె.వి.మహదేవన్ సంగీత సారధ్యంలో వాణిజయరాం ఎన్నో తమిళ, కన్నడ పాటలు పాడారు. 1973లో 'స్వప్నం' అనే మళయాళ చిత్రానికి సలీల్ చౌదరి సంగీత దర్శకత్వంలో 'సౌరయుద్ధత్తిల్ విదర్నారు' అనే పాట పాడారు. ఆ పాట మలయాళంలో మంచి హిట్టయింది. మళయాళ సంగీతదర్శకులు ఎం.కె. అర్జునన్, దేవరాజన్, ఆర్.కె. శేఖర్, దక్షిణామూర్తి, బాబురాజ్, శ్యామ్, రవీంద్రన్, కన్నూర్ రాజన్, జెర్రీ అమలదేవ్ పనిచేసిన సినిమాలకు వాణిజయరాం కొన్ని వేలపాటలు పాడారు. అలాగే కన్నడ చిత్రసీమలో ఎల్.వైద్యనాదన్, టి.జి.లింగప్ప, ఉపేంద్ర కుమార్, హంసలేఖ సంగీత దర్శకత్వం నెరపిన వందలాది సినిమాలలో తన గళం వినిపించారు. తెలుగులో కోదండపాణి వాణిజయరాంతో 'అభిమానవంతులు' (1974) సినిమాకి 'ఎప్పటివలె కాదురా నా స్వామీ' అనే ఒక జావళి పాడించారు. ప్రముఖ కూచిపూడి నాట్యకళాకారిణి పద్మశ్రీ శోభానాయుడు తొలిసారి సినిమాలో ఈ పాటకు నర్తించటం విశేషం. ఇక్కడో విషయం గుర్తు చెయ్యాలి. ప్రముఖ దర్శక నిర్మాత వి.శాంతారాం నిర్మించిన 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే'(1955)లో హీరోయిన్ సంధ్యకి 'జో తుమ్ తోడో పియా మై నహీఉ తోడో రే' అనే మీరా భజన్‌ని సంగీత దర్శకుడు వసంత దేశాయి లతా మంగేష్కర్ చేత పాడించారు. ఈ పాటకి పద్మవిభూషణ్ శివకుమార్ శర్మ సంతూర్ వాద్యం వినిపించారు. హిందీ పాటల్లో సంతూర్ పరికరాన్ని వాడటం ఈ చిత్రంలోనే మొదలైంది. ఈ పాట బహుజనాదరణ పొందింది. 1979లో గుల్జార్ దర్శకత్వంలో వచ్చిన 'మీరా' సినిమాలో పాటలన్నీ సంగీత దర్శకుడు పండిట్ రవిశంకర్ వాణిజయరాంతో పాడించారు. ముఖ్యంగా 'జో తుమ్ తోడో పియా మై నహీఉ తోడో రే' భజన్ ఆమె గళంలో అద్భుతంగా అమరింది. పైగా సంతూర్ వాయిద్యానికి బదులు రవిశంకర్ సితార్ వాయిద్యాన్ని స్వయంగా వాయించటంతో పూవుకు తావి అబ్బినట్లయింది. ఈ పాటకు వాణిజయరాం 'ఫిలిం వరల్డ్ సినీ హెరాల్డ్' బహుమతి అందుకుంది. అందరూ లతా పాటని, వాణిజయరాం పాటని పోల్చి చూసి, వాణి పాడిన పాటే బాగుందని తేల్చారు. ఇదే పాటని యష్ చోప్రా నిర్మించిన 'సిల్ సిలా'(1981) చిత్రంలో సంగీత దర్శకులు శివ్-హరి మళ్లీ లతా చేత పాడించారు. అక్కడ కూడా లతా పాటకన్నా వాణిజయరాం ఆలపించిన భజనే గొప్పగా వుందని తేలింది.

'మీరా' చిత్రం విడుదలైన తరువాత నుంచి వాణిజయరాంను 'మీరా ఆఫ్ మోడరన్ ఇండియా'గా అభివర్ణించడం మొదలైంది. ఈ పాటకు వాణిజయరాం ఉత్తమ గాయనిగా ఫిలింఫేర్ బహుమతి కూడా అందుకుంది. లతాజీకి వాణిజయరాం మీద అసూయ పెరిగేందుకు ఇవన్నీ కారణాలయ్యాయి. ఈ రాజకీయాన్ని భరించలేని వాణిజయరాం హిందీ చిత్రసీమకు దూరంగా జరిగింది. అయితే, ఎం.ఎస్. విశ్వనాథన్, మహదేవన్, రాజన్-నాగేంద్ర, విజయ భాస్కర్, చక్రవర్తి, సత్యం, శంకర్-గణేష్, చంద్రబోస్, ఇళయరాజా వంటి సంగీత దర్శకులు వాణిజయరాం ప్రతిభను చక్కగా వినియోగించుకొని, ఆమె గళం ద్వారా తమ పాటలకి వన్నె తెచ్చారు. తమిళంలో ఎం.ఎస్. విశ్వనాథన్ స్వరం కూర్చిన 'అపూర్వ రాగంగళ్' (తెలుగులో తూర్పు-పడమర) చిత్రంలో 'ఏళు స్వరంగళుక్కుళ్' పాటకు 1976లో జాతీయ స్థాయిలో ఆమె ఉత్తమ గాయని ప్రభుత్వ పురస్కారం అందుకున్నారు. తరువాత ఆ అదృష్టం తెలుగు చిత్రాలకే దక్కింది. 'శంకరాభరణం' (1980)లో ఆలపించిన 'బ్రోచేవారెవరురా', 'మానస సంచరరే', 'దొరకునా ఇటువంటి సేవ' అనే మూడు పాటలకు సంయుక్తంగాబీ 'స్వాతికిరణం'(1991) చిత్రంలో 'ఆనతినీయరా హరా' అనే పాటకు వాణిజయరాంకు జాతీయ స్థాయిలో ప్రభుత్వ అవార్డులు దక్కాయి. ఇవి కాక గుజరాత్ (ఘూంఘట్), తమిళనాడు (అళోఘె ఉన్నై ఆరాధిక్కిరేన్), ఆంధ్రప్రదేశ్ (శంకరాభరణం), ఒడిషా (దేబ్జని) రాష్ట్రాల పురస్కారాలు కోకొల్లలుగా అందాయి. '2015లో ఆమె ఫిలింఫేర్ జీవన సాఫల్య పురస్కారాన్ని, పి.బి. శ్రీనివాస్ అవార్డుని అందుకున్నారు. 1992లో 'సంగీతపీఠ' సన్మానాన్ని అందుకున్న అతి పిన్నవయస్కురాలు వాణిజయరాం కావడం విశేషం. తమిళనాడు ప్రభుత్వం వాణిజయరాంకు 'కలైమామణి' పురస్కారాన్ని, త్యాగరాజర్ భాగవతార్ పేరిట ఇచ్చే జీవన సాఫల్య పురస్కారాన్ని, సుబ్రమణ్య భారతి అవార్డును, ఎం.ఎస్. సుబ్బులక్ష్మి అవార్డులను ప్రదానం చేసింది. చెన్నైలోని ముద్ర అకాడమీ వారు దక్షిణ భారత దేశంలో అత్యుత్తమ సంగీతాన్ని అందించినందుకు వాణిజయరాంకు 'ముద్ర అవార్డు' బహూకరించారు. ఇంకా ఎన్నెన్నో బహుమతులు వాణిజయరాంకు దక్కాయి. ఘంటసాల జాతీయ బహుమతి, దక్షిణ భారత మీరా బహుమతి వాణిజయరాం అందుకున్నారు.

**భక్తి పాటల జగధాత్రి...**

భక్తి పాటలు పాడటంలో పదిహేనేళ్లుగా వాణిజయరాం మహారాజ్ఞిగా వెలుగొందుతున్నారు. రఘునాథ పాణిగ్రాహి తరువాత జయదేవుని అష్టపదులకు పూపిరినిచ్చిన గాయని వాణిజయరాం. ఆమె దాదాపు 18 భాషల్లో భక్తి గీతాలు ఆలపించారు. సంగీతోత్సవాల్లో వాణిజయరాం పాల్గొని ప్రదర్శనలిచ్చేది. 'బద్రి కేదార్ ఫెస్టివల్', 'గంగా మహోత్సవ్', 'వారణాసి ఉత్సవ్', 'స్వామి హరిదాస్ ఫెస్టివల్' వంటి భక్తి ప్రధాన ఉత్సవాల్లో వాణిజయరాంకి ప్రథమ తాంబూలం దక్కేది. ఇక ప్రపంచ వ్యాప్తంగా వాణిజయరాం పాల్గొనని కచేరీలే లేవు. తులసీదాసు, భక్త కబీర్, మీరా, పురందరదాసు, అన్నమయ్య, త్యాగరాజు సంకీర్తనలను సంగీతరూపంలో ముద్రించి భద్రపరిచారు. బ్రిజు మహారాజ్‌తో కలిసి 'టుమ్రి' భజనగీతాలు ఆలపించారు. ప్రఫుల్లకర్ సంగీత సారథ్యంలో ఒడిస్సీ గురుకులచరణ్ మహాపాత్రతో కలిసి 'గీతగోవిందం' ఆల్బం కోసం వాణిజయరాం పాడారు. కుమార గంధర్వతో అత్యంత ప్రజాదరణ పొందిన 'రుణానుబంధచ్య' అనే మరాఠీ శాస్త్రీయ యుగళాన్ని ఆలపించారు. ఈ పాటకు వాణిజయరాం గురువు వసంతదేశాయ్ సంగీతం సమకూర్చారు. ఆమె సొంతంగా స్వరపరచిన 'మురుగన్' భక్తి గీతాలను ఆల్బంగా విడుదలచేశారు. 'సినిమా పాటలకి, భక్తి పాటలకి చాలా వ్యత్యాసం ఉంటుందనిబీ భక్తి పాటలకు శ్రుతిని, రాగాన్ని, లయని సవరించుకొని పాడే సౌలభ్యత వుందని, అదే సినిమా పాటలైతే సంగీత దర్శకుడు బాణీ కట్టిన స్థాయిలోనే, ఆర్కెస్ట్రా ప్రాక్టీసు చేసిన స్థాయిలోనే పాడాల్సి ఉంటుందని వాణిజయరాం చెబుతుంటారు. భక్తి పాటలకు ఉచ్చారణ, సందర్భం, నేటివిటీ, రాగ ఛాయలు చాలా ముఖ్యమని, సంస్కృత పదాలను శబ్దాలంకార పూర్వకంగా వుచ్చరించాల్సి ఉంటుందని వాణి అభిప్రాయం. తనకి స్థానిక భాష రాకున్నా, పదోచ్చారణ, భావం అడిగి తెలుసుకొని ప్రాక్టీసు చేసి పాడుతారు. సింగర్‌కి క్లాసికల్ బేస్ వుంటే రాగ లక్షణాలు అర్థమౌతాయి కనుక మంచి అవుట్ పుట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని వాణిజయరాం అంటారు. ఇప్పుడు వాణిజయరాం ఎక్కువగా భక్తి గీతాల ఆల్బం రికార్డింగు మీద, శాస్త్రీయ సంగీత కచేరీలు చెయ్యటం పై దృష్టి సారించారు.

**తెలుగుదనం నిండిన గళం...**

తెలుగులో వాణిజయరాంకు మంచి పేరు తెచ్చిన చిత్రాలు లెక్క కట్టలేం. 'స్వప్నం', 'అంతులేని కథ', 'మరోచరిత్ర', 'ఘర్షణ', 'మల్లెపూవు', 'గుప్పెడు మనసు', 'ఇది కథ కాదు', ' సీతాకోక చిలక', 'పూజ', 'శ్రుతిలయలు', 'స్వర్ణకమలం', 'స్వాతికిరణం' ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో. ఆమె ప్రముఖ కథక్ మేస్ట్రో పండిట్ బిర్జు మహారాజ్‌తో అనేక ఆల్బమ్‌లు చేశారు. పది వేలకు పైగా పాటలు పాడిన వాణిజయరాంకి 'పద్మ' పురస్కారం ఇవ్వకపోవటం, పుంభావ సరస్వతిని అవమానించినట్లే భావించాలి. వాణిజయరాం భర్త జయరాం మంచి సితార్ వాద్యకారుడు. వీరికి సంతానం లేదు. అందుకే తాము ఆర్జించిన సొమ్మును ఎన్నో సంఘసేవా కార్యక్రమాలకు, అనాథ పిల్ల సంరక్షణకు, చదువులకు వినియోగిస్తుంటారు. వాణిజయరాం చాలా సాధారణంగా వుంటారు. సౌమ్యశీలి. ఇంటి పనుల కోసం ఎవరి మీద ఆధారపడరు. వంటపనులు, ఇంటి పనులు స్వయంగా చక్కదిద్దుకుంటారు. అనారోగ్యంతో వాణి భర్త జయరాం ఇటీవలే కాలం చేశారు. వాణిజయరాం మంచి కవయిత్రి, పెయింటర్ కూడా. వాణిజయరాం నిండు నూరేళ్లు జీవించి ఆజన్మాంతం కళాసేవలో తరించాలని ఆశిద్దాం.

**వాణిజయరాం అలరించిన కొన్ని తెలుగు పాటలు...**

ఆలోకయే శ్రీ బాల కృష్ణం (తరంగం) ... శ్రుతిలయలు
అలలు కలలు ఎగసి ఎగసి ... సీతాకోకచిలక
ఆనతినీయరా హరా ... స్వాతికిరణం
అందెలరవమిది పదములదా ... స్వర్ణకమలం
బ్రోచేవారేవరురా (మైసూర్ వాసుదేవాచారియర్ కృతి)... శంకరాభరణం
దొరకునా ఇటువంటి సేవ ... శంకరాభరణం
ఎన్నెన్నో జన్మల బంధం నీది నాది ... పూజ
ఇన్నిరాసుల యునికి ... శ్రుతిలయలు
జాలిగా జాబిలమ్మ రేయి రేయంతా... స్వాతికిరణం
కురిసేను విరిజల్లులే... ఘర్షణ
మానస సంచరరే ... శంకరాభరణం
మిన్నేటి సూరీడు వచ్చెనమ్మా ... సీతాకోకచిలక
నింగి నేల ఒకటాయెలే ... పూజ
నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా .. వయసు పిలిచింది
నువ్వు వస్తావని బృందావని ఆశగా చూసేనయ్యా కృష్ణయ్యా ... మల్లెపూవు
నేనా పాడనా పాటా ... గుప్పెడు మనసు
ఒక బృందావనం ... ఘర్షణ
పూజలు చేయ పూలు తెచ్చాను ... పూజ
ప్రణతి ప్రణతి ప్రణతి ... స్వాతికిరణం
సాగర సంగమమే ప్రణయ సాగర సంగమమే ... సీతాకోక చిలక
శ్రీ సూర్యనారాయణా మేలుకో ... మంగమ్మగారి మనవడు
శ్రుతినీవు గతి నీవు ... స్వాతికిరణం
తెలుమంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ ... స్వాతికిరణం
ఏ పాట నే పాడనూ ... సీతామాలక్ష్మి విధిచేయు వింతలన్నీ ... మరోచరిత్ర

# గిరిజనులు ఆరాధ్య దైవం పోతురాజు బాబు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలంలో గల చీమలపాడు పంచాయతీ పరిధిలో కళ్యాణపులోవ లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ పోతరాజు మరియు పెద్దింట మ్మ దేవస్థానం అనేక సంవత్సరాలనుంచి గిరిజన కుల దైవంగా పూజలు అందుకుంటున్నారు. 1960 ప్రాంతంలో వరాహ నది మీద రిజర్వాయర్ నిర్మాణం జరిగినప్పుడు పురాతన దేవాలయం నది గర్భంలో విడిచిపెట్టి భక్తుల దర్శనాన్ని అనుగుణంగా రిజర్వాయర్ తూర్పు దిశలో కళ్యాణ పోతురాజు ప్రతిరూపంగా శివలింగాన్ని ప్రతిష్ట జరిగిందని శ్రీ కళ్యాణ పోతరాజు కు ప్రత్యేక రూపం అంటూ లేకపోవడం వల్ల నిరాకార రూపి అయినటువంటి శ్రీ స్వామివారిని దారువు రూపంలో పోతురాజు బాబు ప్రతిమ గా భావిస్తూ నిత్యం పూజలు అందుకుంటారు. రిజర్వాయర్ నిర్మాణ సమయంలో ఇంజనీర్ కలలో శ్రీ స్వామివారి కనిపించి పురాతన దేవాలయం రిజర్వాయర్ గర్భంలో విడిచిపెట్టి రిజర్వాయర్ వెలుపల భక్తులు యొక్క సౌకర్యార్థం వేరే గుడీ నిర్మాణంగావించాలని స్వామివారి కలలో చెప్పిన విధంగా ఆనాటి ఇంజనీర్ రిజర్వాయర్ గర్భంలో విగ్రహం విడిచిపెట్టి రిజర్వాయర్ నిర్మాణం గావించారని గిరిజన వృద్ధులు ఈ నాటి ఆ ప్రాంతంలో చెబుతూ ఉంటారు. చీమలపాడు పంచాయతీ పరిధిలో కొండ ఎగువన్న గిరిజన గ్రామాలకు వివిధ వాణిజ్య,వర్తక,వ్యాపార, నిమిత్తం వెళ్లే క్రమంలో శ్రీ పోతురాజు వారిని నమస్కరించి వెళ్లినట్లయితే వ్యాపారం సక్రమంగా జరిగి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుతారు ఇక్కడ ప్రగాఢ విశ్వాసం. ఉత్తరాంధ్ర జిల్లాలో అతిపెద్ద గిరిజన దైవంగా మారుమూల గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణపుతురాజు బాబు మరియు పెద్దింటమ్మ దేవస్థానానికి భక్తులు వచ్చి దర్శించి మొక్కులు చెల్లించటం అనాదిగా వస్తున్న ఆచారం. స్వర్గీయ బోండా సన్యాసి దొర కుటుంబీకుల శ్రీ స్వామి వారికి నిత్య,దూప, దీప, నైవేద్య, కైంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రాను రాను భక్తుల తాకిడీ విపరీతంగా పెరగడం వల్ల 2001 లో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలన సౌలభ్యం దృష్టా కార్యనిర్వహధికారి నిర్మించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి మూడు రోజుల పాటు తిరునాళ్లు జాతర ఉత్సవాలు గ్రామ పెద్దలు ధర్మకర్తల మండలి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమీక్షలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణం కీ ఐదు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట లో నాలగవ రోజు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో 6,7 వార్డులు లో పర్యటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొని వెను వెంటనే ఆయా శాఖ అధికారులు కీ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా గా దేవతమ్మ గుడి వద్ద, బాబు జగజీవన్ రాయ్ విగ్రహం వద్ద సభ ఏర్పాటు చేశారు. దేవతమ్మ ఆలయం వద్ద కరెంట్ స్తంభం ప్రమాదకరం గా ఉందని స్థానికులు చెప్పడం తో వెంటనే స్తంభం తొలగించాలని ఏఇ కీ ఆదేశించారు. జగజీవన్ రాయ్ విగ్రహం పక్క స్థలం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేయటం జరిగింది. అలాగే రాబర్ట్ మాస్టర్ ఇంటి నుండి దేవతమ్మ గుడి మీదుగా బాబు జగజీవన్ రాయ్ విగ్రహం వరకు డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని అధికారులు అదేశించారు. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్, ఎంపీడీవో, మండల అధ్యక్షులు కంచిపాటి జగ్గారావు, ఎంపీపీ పైల రాజు, జడ్పీటీసీ రమణమ్మ, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అధిమూర్తి, డీసీఎంస్ డైరెక్టర్ సత్య దేవ్, మండల ఉప అధ్యక్షులు శీలం శంకరావు, శీలం గోవింద్, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, వైస్ సర్పంచ్ పందల దేవా, వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో -కన్వీనర్ డీఎస్ఎస్ లక్ష్మి, మెంబర్లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది, వెలుగు సీసీలు వాలంటరీలు, పాల్గొన్నారు.

# బాలలపై మత్తు పదార్థాల నీడ పడరాదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బాలలు విద్యార్థులపై మాదకద్రవ్యాల నీడ కూడా పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలీసు ఎక్సైజ్ స్త్రీ శిశు సంక్షేమ, ఇన్కమ్ టాక్స్ శాఖలు కలసి తనిఖీలు నిర్వహించాలన్నారు. 18 సం.ల లోపు పిల్లలకు మత్తు పానీ యాలు అమ్మబడవని బోర్డులు పెట్టిం చాలన్నారు. విద్యాలయాల్లో, తల్లిదం డ్రులు మహిళా సంఘాల సమావేశాల్లో మహిళా సంఘాల సమావేశాల్లో మత్తు పదార్థాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి తెలియజేయాలన్నారు. విద్యార్థులకు పాఠశాలల్లో వసతి గృహాల్లో కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.

కమిషన్ సభ్యులూ గొండు సీతారాం మాట్లాడుతూ బాలల,విద్యార్థుల జీవితాలను ఛిద్రం చేస్తున్న మత్తు పదార్థాలు,బాలల అక్రమ రవాణా వ్యవహారాలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతోందన్నారు. బాలలను మత్తు పదార్థాలు, వ్యసనాల నుండి బాలల అక్రమ రవాణాలను అరికట్టే దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలతో బాలల మత్తు పదార్థాలు అక్రమ బాలల రవాణా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సమాయత్తం చేస్తున్నామని అన్నారు. కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమా మాట్లాడుతూ మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు సమావేశాలలో సంఘ సభ్యులు అధికారులు డాక్టర్లు సామాజిక విశ్లేషకులచే సూచనలు ఇప్పిం చాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు టీ. ఆదిలక్ష్మి, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు జి.ఉమా, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్. రాధ, అడిషనల్ ఎస్పీ పిఎస్ఎన్ రావు, జిల్లా ఆబ్కారి అధికారి ఎన్వి రమణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఉషారాణి, అదనపు వైద్య శాఖాధికారి ఎం. శారదాబాయి బీసీ సంక్షేమ అధికారి కే. రాజేశ్వరి సాంఘిక సంక్షేమాధికారి టి అజయ్ బాబు శాఖ ఏడి జి.జ్యోతి, ఎస్సీ సంక్షేమ అధికారి నాగ శిరీష, దిశా పోలీస్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మి, డ్రగ్ కంట్రోల్, కమర్షియల్ ట్యాక్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విష ప్రచారానికి పరాకాష్ట చంద్ర బాబు మీడియా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజలను గందరగోళానికి గురి చేయటానికి విషం కక్కుతూ అసత్య ప్రచారాలకు పరాకాష్ట గా చంద్రబాబు వర్గ మీడియా మారిపోయిందనీ, రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి త్రీవస్థాయిలో ద్వజమెత్తారు.

ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక కథనాలపై జమ్మలమడక మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అండ్ కో వర్గ మీడియా ఆభూత, అసత్య వార్తల ప్రచారం ద్వారా లబ్ధిపొందాల నుకుంటున్నారనీ, ఇంతకంటే దౌర్భాగ్యం ఉండదని జమ్మలమడక పేర్కొన్నారు. పూర్తి అవాస్తవమైన వార్తలను ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ, చంద్రబాబు అనుకూల మీడియా ప్రభుత్వం రాసిన లెటర్ వలన అర్థం అవుతుందన్నారు. ఉపాధి హామీ నిధులన్నీ భవన నిర్మాణాలకే కేటాయిస్తూ, గ్రామీణ రోడ్లను నిర్లక్ష్యం చేస్తున్నారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి ఇప్పటివరకు రూ.21.574.81 కోట్లతో ఎంజిఎస్ఆర్ఎస్ మెటీరియల్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఇతర శాఖల నిధుల ద్వారా రోడ్డులు వేసారనీ అన్నారు. గత మూడు సంవత్సరాల్లో దాదాపు రూ.3.112.97 కోట్లు సిమెంట్ రోడ్లు, రహదారులు, డ్రైన్లకు ఖర్చుపెట్టాం. (భవన నిర్మాణాలు. కాకుండా). ఇవి కాకుండా గత ప్రభుత్వ హయాంలో రహదారులు, బి టి రోడ్లు, డ్రైన్లు వంటి పనులు చేసారని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈరోజు వరకు గత ప్రభుత్వంలో ప్రారంభించి మధ్యలో ఆపేసిన పనులు మరియు కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి 47,258 కిలోమీటర్ల పొడవైన రహదారులు, సిమెంటు రోడ్లు, బీటీ రోడ్లకు సంబంధించి 49,402 పనులు జరుగుతున్నాయని, గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రహదారులు, బి టి రోడ్లు, డ్రైన్లు వంటి పనులు చేసి బిల్లులు చెల్లించక, మధ్యలో ఆపేసిన పనులు పూర్తి చేసి బిల్లులు చెల్లించడానికి దాదాపు రూ.4400 కోట్లు జగన్ ప్రభుత్వ హయం లో ఖర్చుపెట్టిందని వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు వర్గ మీడియా పూర్తి అవాస్తవాలను ప్రచురించటాన్ని జమ్మలమడక తీవ్రంగా ఖండిచారు.

# జిల్లా ప్రధమ మహా సభలు జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి.జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు విజ్ఞప్తి రైతు సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ప్రధమ మహాసభలు మార్చి నెలలో పార్వతీపురం లో జరుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు వివరాలను పత్రికలకు విడుదల చేశారు.ఈరోజు స్థానిక ఎస్వీఆర్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో గురుబిల్లి అప్పలనాయుడు అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు సమీక్షించుకోవడం జరిగింది. ప్రధానంగా ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం రైతులతో దాగుడుమూతలు ఆడుతుందని దీనివల్ల ఆరుగాలం కష్టపడిన రైతులు, ప్రభుత్వ మద్దతు ధర పొందలేక దళారుల,మిల్లర్ దోపిడీకి గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంట అంతటినీ కొనుగోలు చేయకుండా కొన్ని పరిమితులు విధించడం సరికాదని తక్షణమే పంట అంతటినీ కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి పటిష్టమైన సంఘ నిర్మాణం తప్ప మరో మార్గం లేదన్నారు.ప్రతి గ్రామంలో సంఘం సభ్యత్వం చేర్పించి గ్రామ,మండల, నియోజకవర్గ కమిటీలు సంఘ నిర్మాణ అవసరాన్ని తెలియజేశారు. మార్చి నెల లో పార్వతీపురంలో జిల్లా ప్రధమ మహాసభ జరపాలని సమావేశం తీర్మానం చేసింది.ప్రస్తుత ధాన్యం కొనుగోలు పై రైతుల పడుతున్న బాధలను ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని దీనిపై దశలవారు ఉద్యమం తప్ప మరో మార్గం లేదని,అందులో భాగంగా రేపు అనగా గురువారం నాడు కలెక్టర్ గారికి రైతు సంఘం తరపున ప్రతినిధులతో విజ్ఞాపన పత్రం ఇచ్చి ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం చేస్తున్న తత్సారం వల్ల ధాన్య కొనే నాథుడు లేక దళారులు,మిల్లర్లు అడిగే తక్కువ ధరకే అమ్ముకొని ప్రభుత్వ ధర ప్రభుత్వ మద్దతు ధరను పొందలేని దీనస్థితి రైతుదని దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టకపోతే దసల వారి ఉద్యమానికి రైతాంగం సిద్ధమవుతున్న విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది. ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని ధాన్యం సేకరణ గడువును మార్చి నెల వరకు పెంచాలని కోరుతూ దశల వారి ఉద్యమ కార్యక్రమం వివరాలు:-ఈనెల 13 నుంచి 20వ తేదీ వరకుఅన్ని ఆర్బికే కేంద్రాలకు రైతులు విజ్ఞాపన లు ఇచ్చి నిరసనలు తెలపటం,ధాన్య సేకరణ గడువు పెంచి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని అంతటిని ధాన్యంకొనుగోలు చేయకపోతే ఈనెల 25 నుంచి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక నిరసన కార్యక్రమాలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సమావేశం లో తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్నవారు కిమిడి రామమూర్తి నాయుడు కౌలు రైతుల సంఘం (జిల్లా అధ్యక్షులు), బివి రమణ, వంగపండు శంకరరావు, వావిలపల్లి రమణమూర్తి, పిట్ట రమణ,జాగాన వెంకటరమణ,నల్ల రాము,వండాన కూర్మా రావు, సింహాచలం,పతివాడ సిమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖలో భమిడిపాటి సేవలు మరవలేనివి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాచార శాఖలో వివిధ హెూదాలలో విధులు నిర్వహించిన భమిడిపాటి జగన్నాథరావు సేపలు మరుపలేనివని సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ అన్నారు. బుధవారం సాయంత్రం సమాచార శాఖలో భమిడిపాటి జగన్నాధరావు ఆకస్మిక మరణానికి సంతాప సభ ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1984 నుండి 6 సంవత్సరములు పాటు విశాఖ జిల్లాలో వివిధ హెూదాలలో విధులు నిర్వహించిన అనంతరం పదోన్నతిపై గవర్నర్ ప్రెస్ సెక్రటరీగా, సమాచార శాఖలో జాయింట్ డైరెక్టరుగా పనిచేశారు, రచయితగా వారి రచనలు పుస్తకాలుగా ముద్రించబడ్డాయన్నారు. 89 సంవత్సరములు వయసులో ఈ నెల 6వ తేదీన తుది శ్వాస విడిచారని ఆయని ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

పదవీ విరమణ చెందిన ప్రాంతీయ ఉప సంచాలకులు పి.గోవిందరావు మాట్లాడుతూ భమిడిపాటి జగన్నాధరావు విధులు పట్ల ఎంతో నిబద్ధతతో నిర్వ హించేవారని అదే విధంగా తన తోటి ఉద్యోగులకు విధులు నిర్వహణలో ఎన్నో మెళుకువలు తెలియజెప్పేవారని అన్నారు. ఆయనతో కలసి పనిచేయడం ఒక తీపిజ్ఞాపకంగా ఉంటుందని, ఆయన రచనలు సంఘాన్ని ఉత్తేజపరిచే విధంగా ఉండేవి అన్నారు. ఆయన లేని లోటు తీరలేనిదని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పదవీ విరమణ చేసిన సహాయ సంచాలకులు ఆర్. త్యాగరాజు మాట్లాడుతూ భమిడిపాటి జగన్నాధరావుతో కలసి పనిచేయడం తన అదృష్టంగా భావించానన్నారు. మంచి రచయిత అని అటువంటి వారిని కోల్పోవడం ఎంతో బాధాకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సూపరింటెం డెంట్ జివికెఎస్. ప్రసాదు, ఎఇఐఇ సిహెచ్.మల్లిఖార్జునరావు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488